క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
హైదరాబాద్
2-5-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 30
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# కులగణనలో తెలంగాణ రోల్ మాడల్

కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ మార్గనిర్దేశర ప్రకారం, తెలంగాణలో కుల గణనను సక్రమంగా నిర్వహించి, దేశానికి ఒక మోడల్‌గా నిలిపింది

**మా అనుభవాన్ని ఉపయోగించుకోండి.. మేం అనేక రకాలుగా కసరత్తు చేసి అనుభవం పొందాం**

- రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదు
- రాష్ట్రం యూనిట్‌గా కులగణన చేపట్టాలి
- పలు రకాల కమిటీలు వేసి స్పష్టంగా ముందుకు వెళ్లాలి
- ఏడాది కాలపరిమితిలో గణనను పూర్తి చేయాలి
- మీడియా సమావేశంలో కేంద్రానికి సిఎం రేంవత్ సూచనలు

హైదరాబాద్,మే1(ఆర్ఎన్ఎ): గురువారం సిఎం మీడియాతో మాట్లాడారు. కేశవరావు, మధుయాష్కీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని యూనిట్‌గా కుల గణన చేయడం అత్యంత అవసరం అని చెప్పారు.



మిగతా 2,3లో

## సమ్మె ఆలోచన విరమించుకోండి

- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది
- సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే
- గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం
- మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ



## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

- తెలంగానలోనూ తూతూత మంత్రంగా సర్వే
- ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

మిగతా 2లో

# రోడ్లు లేని గ్రామాలకు మహార్దశ....

## మొదటి విడతలో 7,835 కిలో మీటర్లు.



- హామ్ ప్రాజెక్టులో భాగంగా మూడు దశల్లో పనులు.
- 9 ఉమ్మడి జిల్లాల్లో ఇప్పటికే 4 వేల కిలోమీటర్ల సర్వే పూర్తి.
- ప్రజా ప్రతినిధుల ఆమోదంతోనే ప్రతిపాదనలు.
- వచ్చే ఏడాది జనవరి నుంచి పనుల ప్రారంభం.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :

**రోడ్లు లేని మారుమూల గ్రామాల ప్రజలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఆయా గ్రామాలకు రోడ్లు వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలో 17 వేల కిలోమీటర్లు పంచాయతీ రాజ్ శాఖ రోడ్లు చేయబోతోంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ ( హామ్ ) విధానంలో పెద్ద ఎత్తున రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం రూపకల్పన చేసింది.**

ఇప్పటికే రాష్ట్రంలోని 9 ఉమ్మడి జిల్లాల్లో 4 వేల కిలోమీటర్ల సర్వే పూర్తి చేసింది. అందుకు హామ్ పనుల పర్యవేక్షణ కోసం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక అధికారిని నియమించారు. రాష్ట్రంలో గ్రామీణ రోడ్లు బాగుంటేనే పల్లెలు ఆర్థికాభివృద్ధి చెందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే రోడ్డు సౌకర్యం లేని మారుమూల గ్రామాలకు రోడ్లు వేసేందుకు సంకల్పించింది.

మిగతా 3లో



## అమరావతి నిర్మాణానికి పునఃసంకల్పం

- నేడు రాజధాని పనులను ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రజల ఆకాంక్షల ప్రతిరూపం.. అభివృద్ధి పనులకు శ్రీకారం

అమరావతి : రాష్ట్ర చరిత్రలో మరో మహోన్నత ఘట్టం శుక్రవారం ఆవిష్కృతమవుతోంది. ఆంధ్రుల ఆశలకు, ఆకాంక్షలకు కేంద్రమైన రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేసింది. పదేళ్ల క్రితం 2015 అక్టోబరు 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

మిగతా 2లో



## బీజేపీ ఎంపీ ఈటలకు హైకోర్టులో చుక్కెదురు

2లో

## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

- వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

మహబూబ్‌నగర్, క్రైమ్ మిర్రర్: ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం

## ఎవరినీ వదిలిపెట్టం!

- పహల్గాంలో దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ వేటాడుతాం
- కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరిక



న్యూఢిల్లీ: ప్రతి ఉగ్రవాద చర్యకూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారత్ తగిన సమాధానం ఇస్తుందని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తేల్చిచెప్పారు. పిరికిపందల్లా దాడులకు పాల్పడి అదే

మిగతా 2లో

## కష్టపడితేనే పనివిలువ తెలుస్తుంది

- ప్రతి ఒక్కరూ కష్టపడే అవకాశం ఉండాలి
- యువత వ్యవసాయరంగంలో రాణించాలి
- ఉపాధి హామీ పతకం మనకు గొప్పవరం
- ఉపాధిశ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్



అమరావతి, (క్రైమ్ మిర్రర్): ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తమ ప్రభుత్వంలో శ్రామికులకు గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు.

మిగతా 9లో

## రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తా

- మహిళలు కూడా అన్నిరంగాల్లో రాణించాలి
- యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి
- 175 నియోజకవర్గాల్లో చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు
- నెల్లూరు పర్యటనలో పలు అభివృద్ధి పనులకు బాబు ప్రారంభం

నెల్లూరు, (క్రైమ్ మిర్రర్): రైతుల్ని పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు.



మిగతా 2లో

# రోడ్లు లేని గ్రామాలకు మహర్దశ....

(మొదటి పేజీ తరువాయి)

గ్రామీణ రోడ్ల నిర్మాణం ఆధునీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం హైబ్రీడ్ యాన్యుటీ మోడ్ ( హెచ్ఏఎం) విధానానికి శ్రీకారం చుట్టింది. జాతీయ, ఆర్ అండ్ బి రోడ్లు వేస్తున్నట్లు గానే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లను వేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. గ్రామం నుంచి మండలం, జిల్లా కేంద్రాలకు కలిపే రోడ్లకు వీటిని అనుసంధానించ నున్నారు. ఈ మేరకు హామ్ విధానంలో ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

**తొలి విడతలో 7,835 కిలో మీటర్లు :**

రాష్ట్రంలో 17,300 కిలోమీటర్ల పంచాయతీ రాజ్ రోడ్లు, 12,000 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే మొదటి విడతలో 7,835 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు నిర్మించనుంది. కాగా 9 ఉమ్మడి జిల్లాల్లో ఇప్పటికే పంచాయతీ రోడ్లకు 4 వేల కిలోమీటర్ల మేర సర్వే పూర్తి చేసింది. మొదటి విడతలో భాగంగా ఉమ్మడి అదిలాబాద్ లో 1011.89 కిలోమీటర్ల పంచాయతీ రాజ్ రోడ్లు, 577.74 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్లు, ఉమ్మడి కరీంనగర్ లో 696.38 పంచాయతీ రాజ్, 576.94 కిలోమీటర్ల ఆర్ అండ్ బి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 1002.72 కిలోమీటర్లు పంచాయతీ రాజ్, 629.72 కిలోమీటర్ల ఆర్ అండ్ బి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 575.19 కిలోమీటర్లు పంచాయతీ రాజ్, 646.36 కిలోమీటర్లు ఆర్ అండ్ బి, ఉమ్మడి మెదక్ జిల్లాలో 1084.10 కిలోమీటర్ల పంచాయతీ రాజ్, 523.58 కిలోమీటర్ల ఆర్ అండ్ బి, ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1106.43 కిలోమీటర్ల పంచాయతీ రాజ్, 696.68 కిలోమీటర్ల ఆర్ అండ్ బి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 528.30 కిలోమీటర్ల పంచాయతీ రాజ్, 362.46 కిలోమీటర్ల ఆర్ అండ్ బి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 801.37 కిలోమీటర్ల పంచాయతీ రాజ్, 465.74 కిలోమీటర్ల ఆర్ అండ్ బి, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1028.46 కిలోమీటర్ల పంచాయతీ రాజ్, 711.13 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం



చేపట్టనున్నారు.

**ప్రజా ప్రతినిదుల ఆమోదం :**

రాష్ట్రంలోని ఆయా నియోజకవర్గాల్లో గల ప్రజా ప్రతినిధుల నుంచి ఆమోదం పొందిన తర్వాత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు రహదారుల ప్రతిపాదనలు ఫైనల్ చేసినట్లు సమాచారం. సమయం వృధా కాకుండా సమాంతరంగా సర్వే కొనసాగనుంది. రహదారుల నిర్మాణ పనులు వచ్చే ఏడాది జనవరి నుంచి ప్రారంభించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. హామ్ పనుల పర్యవేక్షణ కోసం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక అధికారిని నియమించారు. ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగాన్ని నోడల్ విభాగంగా నియమిస్తూ, కన్వీనర్ గా ఈఎన్సీ పంచాయతీ రాజ్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలు సైతం సిద్ధమవుతున్నాయి. కన్సల్టెంట్ కంపెనీలు ఇచ్చే డీపీఆర్ కు అనుగుణంగా బడ్జెట్ ను రూపొందించి కేబినెట్ ఆమోదం తీసుకుంటారు.

**మూడు దశల్లో పనులు :**

ప్రాజెక్ట్ ను 3 దశల్లో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశ పనులను 2026 జనవరిలో, రెండో దశ పనులను 2026 మార్చి లో, మూడో దశ పనులను 2026 జూన్ లో ప్రారంభించనున్నారు. కన్సల్టెంట్ లు, అధికారులు అంచనాలను తయారు చేసిన మీదట టెండర్లు, అగ్రిమెంట్లు, వివిధ పనులను చేపట్టనున్నారు.

## విధి విధానాలపై కేబినెట్ లో చర్చ

హామ్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రణాళికా పరమైన, సాంకేతిక, ఆర్థిక, న్యాయపరమైన అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసేందుకు ప్రభుత్వానికి సలహాలు, సూచనల కోసం ఆర్వే అసోసియేట్, లీ అసోసియేట్ సంయుక్త సంస్థను ప్రభుత్వం టెండర్ ప్రక్రియలో ఎంపిక చేసింది. హామ్ ప్రాజెక్టు డీపీఆర్ లను కన్సల్టెంట్స్ సిద్ధం చేయనున్నారు. దీనిపై కేబినెట్ లో చర్చించిన తర్వాత హామ్ ప్రాజెక్టు విధి విధానాలను ఖరారు చేయనున్నట్లు సమాచారం. ఆ తర్వాత పంచాయతీ రాజ్ శాఖ టెండర్ ప్రక్రియను మొదలు పెట్టనుంది. హామ్ ప్రాజెక్టులో భాగంగా రోడ్డు నిర్మాణానికి సంబంధించి కొంత వాటాను ప్రభుత్వం భరిస్తుంది. మిగిలిన వాటాను టెండర్ దక్కించుకునే కంపెనీలే భరించాల్సి ఉంటుంది. ప్రభుత్వం నుంచి ఎటువంటి గ్యారంటీ ఉండదు. 15 ఏళ్ల పాటు సదరు కంపెనీ నిర్వహణ బాధ్యతలను చేపట్టాల్సి ఉంటుంది. ఇప్పటికే కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లో హామ్ విధానం అమలవుతోంది. ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా త్వరితగతిన గ్రామీణ రహదారుల నిర్మాణం పూర్తి చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అందుకు అనుగుణంగా నిర్దేశించుకున్న గడువు లోగా పనులు చేపట్టి పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీచేశారు.

## సమ్మె ఆలోచన విరమించుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన ముడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ-ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## ఎవరినీ దిలిపెట్టం!

(మొదటి పేజీ తరువాయి)

గొప్ప విజయంగా భావిస్తూ పొంగిపోవద్దని ఉగ్రవాదులకు హితవు పలికారు. ఇది నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత్ అనే సంగతి గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. ఒకరి తర్వాత ఒకరిపై వరుసగా ప్రతీకారం తీర్చుకుంటామని ఉగ్రవాదులను ఘాటుగా హెచ్చరించారు. దేశంలో ఉగ్రవాదాన్ని ప్రతి మూల నుంచీ అంతం చేస్తామని పునరుద్ఘాటించారు. ఒక్క అంగుళం భూభాగంలోనూ ఉగ్రవాదం అనేది లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.అనుకున్నది సాధించి తీరుతామని ప్రతిజ్ఞ చేశారు. ఆయన గురువారం ఢిల్లీలో ఓ కార్యక్రమంలో ప్రసంగించారు. ఉగ్రవాదంపై తాము ప్రారంభించిన పోరాటానికి అంతర్జాతీయ సమాజం మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ పోరాటంలో 140 కోట్ల మంది భారతీయుల మద్దతే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అందరి మద్దతు కావాలని చెప్పారు. ఉగ్రవాదాన్ని నామరూపాల్లేకుండా చేయడానికి ప్రపంచమంతా ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. మనమంతా చేతులు కలిపి పనిచేస్తే ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేయొచ్చని తెలిపారు. ఇండియాలో దాడులకు పాల్పడి, ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ముష్కరులకు తగిన శిక్ష విధించడం తథ్యమని అన్నారు. ఉగ్రవాదం పూర్తిగా అంతమయ్యే దాకా తమ పోరాటం ఆగదని వెల్లడించారు. పహల్గాంలో దాడికి పాల్పడిన ప్రతి ఒక్క ముష్కరుడినీ వేటాడుతామని అమిత్ షా స్పష్టంచేశారు. వారు శిక్ష నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని అన్నారు. మోదీ ప్రభుత్వం ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోదని చెప్పారు. 26 మందిని హత్య చేసి, గెలిచామనుకుంటే అది పొరపాటే అవుతుందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదుల అరాచకాలను సహించే ప్రసక్తే లేదన్నారు.

## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీని కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చేయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమిషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు .

## రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తా

ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలని, దీనిని సాధించేందుకు అండగా ఉంటామన్నారు. మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలని, మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని అన్నారు. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదే అని, పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలిని .. ఉద్యోగాలు చేయడం కాదు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో ఏర్పాటు- చేసిన ప్రజావేదికపై సీఎం మాట్లాడారు. అమరావతిలో భూములు ఇచ్చిన వారికి ప్లాట్లను అభివృద్ధి చేసి ఇస్తున్నాం, దీనివల్ల వారు కోటీశ్వరులు అవుతారు. ఎన్నో విద్యా సంస్థలకు భూములు ఇచ్చాం. నేను చేపట్టిన ఎన్నో ప్రాజెక్టులకు సంబంధించి ఏ రైతుకూ అన్యాయం చేయలేదు. అభివృద్ధిని సహించలేని కొందరు ఇబ్బందులు పెడుతున్నారు. నెల్లూరు జిల్లాలో తరతరాలుగా వెనుకబడిన యానాది కుటుంబాలను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేస్తాం. వీటిలో పరిశ్రమలను తీసుకువస్తాం. వ్యవసాయం తర్వాత పారిశ్రామిక రంగంలో కూడా ఉపాధి అధికంగా లభిస్తుందన్నారు. ఈ పార్కులలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం. గతంలో నేను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చాను. దానివల్ల ఎందరికో ఉద్యోగాలు వచ్చాయి. ప్రస్తుతం ఏఐ వచ్చింది, భవిష్యత్తు కూడా దీనికే ఉంటు-ంది. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కింద అమరావతిలో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అదేవిధంగా విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురంలలో రీజనల్ హబ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యా సంస్థలను, పరిశ్రమలను అనుసంధానం చేస్తున్నాం. దీనివల్ల ఎందరికో ఉపాధి వస్తుంది. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలి. విదేశాల్లో తెలుగువాళ్లు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలి. దీనిని సాధించేందుకు అండగా ఉంటాం. సింగల్ విండో కింద రుణాలు, సబ్సిడీ ఇస్తాం.

## అమరావతి నిర్మాణానికి పునఃసంకల్పం

(మొదటి పేజీ తరువాయి)

కర్ణాటకకు బెంగళూరులా, తమిళనాడుకు చెన్నైలా, తెలంగాణకు హైదరాబాద్‌లా.. సంపద సృష్టికి, ఉద్యోగాలు, ఉపాధి కల్పనకు కేంద్రంగా రాష్ట్రానికి ఒక ఆధునిక మహానగరం రాజధానిగా ఉండాలన్న ఐదు కోట్ల ఆంధ్రుల కలలు సాకారం కాబోతున్న రోజు ఇది. జగన్ ప్రభుత్వం రాజధాని పనుల్ని నిలిపేసి భౌతికంగా చేసిన నష్టం కంటే, అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ను, పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీయడం ద్వారా చేసిన నష్టం చాలా తీవ్రమైంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధాని పునర్నిర్మాణానికి నడుంకట్టింది. అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ను, పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని పునరుద్ధరించింది. రాజధాని నిర్మాణానికి సంబంధించి అన్ని పనులూ ఏకకాలంలో చేపట్టేలా రూ.77,250 కోట్లతో అంచనాలు సిద్ధం చేసింది. రూ.49,000 కోట్ల పనులకు ఇప్పటికే టెండర్లు ఖరారు చేసింది. కేంద్ర ప్రభుత్వంలో తెదేపా కీలక భాగస్వామిగా ఉండటంతో.. అమరావతి నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తామని కేంద్రం భరోసా ఇచ్చింది. ప్రపంచబ్యాంకు, ఏడీబీలను ఒప్పించి ఆఘమేఘాలపై రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం వచ్చేలా చేసింది. హడ్కో మరో రూ.11 వేల కోట్ల రుణం మంజూరు చేసింది. రాజధాని అమరావతికి రైలు సౌకర్యం కల్పించడానికి ఎర్రుపాలెం-నంబూరు మధ్య 56.53 కి.మీ. మేర రైల్వే లైన్ నిర్మాణానికి రైల్వే బోర్డు రూ.2,047 కోట్లు మంజూరు చేసింది. 189.4 కి.మీ. పొడవున అమరావతి అవుటర్ రింగ్ రోడ్డును రూ.16,310 కోట్లతో చేపట్టేందుకు కేంద్రం మోదించింది. భూసేకరణ ఖర్చును కేంద్రమే భరిస్తుంది.

## బీజేపీ ఎంపీ ఈటలకు హైకోర్టులో చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. తనపై దాఖలైన కేసును కొట్టేయాలని ఆయన చేసిన అభ్యర్థన పిటిషన్‌ను గురువారం న్యాయస్థానం కొట్టేసింది. ఘట్‌కేసర్‌లోని కొర్రెములలో శ్రీహర్ష కన్‌స్ట్రక్షన్ సెక్యూరిటీ గార్డుపై ఈటల రాజేందర్ చేయి చేసుకున్నారని అభియోగం ఉంది. సెక్యూరిటీ గార్డు ఫిర్యాదు మేరకు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు ఈటలపై కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. అయితే కేసులో ప్రాథమిక ఆధారాలున్నందునే పోలీసులు కేసు నమోదు చేశారని, ఈ దశలో కేసును కొట్టేయొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం.. ఈటలపై నమోదైన కేసును కొట్టేసేందుకు నిరాకరించింది. కేసు గురించి కింది కోర్టులోనే తేల్చుకోవాలని ఈటలకు సూచిస్తూ పిటిషన్‌ను కొట్టేసింది.

# హైదరాబాద్‌లోని భరత్ నగర్ స్టేషన్ సమీపంలో మొరాయించిన మెట్రో రైలు!

- మియాపూర్-ఎల్బీనగర్ మార్గంలో సాంకేతిక సమస్య
- భరత్ నగర్ సమీపంలో 20 నిమిషాలు ఆగిపోయిన రైలు
- ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు
- మెట్రో సిబ్బంది జోక్యంతో సమస్య పరిష్కారం



హైదరాబాద్ నగర ప్రజలకు వేగవంతమైన రవాణా సౌకర్యాన్ని అందిస్తున్న హైదరాబాద్ మెట్రో రైలు సేవలకు అంతరాయం కలిగింది. అత్యంత రద్దీగా ఉండే మియాపూర్ - ఎల్బీనగర్ కారిడార్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఒక మెట్రో రైలు మార్గమధ్యంలో నిలిచిపోయింది. ఈ సంఘటనతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే, మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వైపు వెళుతున్న మెట్రో రైలులో సాంకేతిక సమస్య తలెత్తింది. దీని కారణంగా రైలు భరత్ నగర్ స్టేషన్ సమీపంలో సుమారు 20 నిమిషాల పాటు నిలిచిపోయింది. రైలు ఆగిపోవడంతో ఏం జరిగిందో తెలియక ప్రయాణికులు కొంత ఆందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే హైదరాబాద్ మెట్రో రైల్ సాంకేతిక సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతు చర్యలు చేపట్టారు. దాదాపు 20 నిమిషాల పాటు శ్రమించి సాంకేతిక సమస్యను పరిష్కరించారు.



## రైతులను వెంటాడుతున్న వానగండం

### పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలు

### భూపాలపల్లి, ఖమ్మం జిల్లాల్లో మామిడి, బొప్పాయికి నష్టం

**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** చెడగొట్టు వాన రైతులను వెంటాడుతోంది. ఇటీవల పలు జిల్లాలో కురుస్తున్న వడళ్ల వానకు రైతులు ఆగమాగం అవుతున్నారు. రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మామడి పంటలు వానలకు దెబ్బతిన్నాయి. భూపాల్‌పల్లి జిల్లాలో పలు మండలాల్లో అకాల వర్షం మామిడి పంటను దెబ్బతీసింది. ఈదురుగాలుతో రాళ్లు పడడంతో చేతికొచ్చిన వడ్లు పొలంలోనే రాలిపోయాయి. చాలాచోట్ల కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. వరితో పాటు మక్కజొన్న, మామిడి, కూరగాయల పంటలు కూడా దెబ్బతిన్నాయి. మామిడి తోటల్లోని మామిడి కాయలు నేలరాలాయి. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నారు. అయితే తమకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు. ఖమ్మం జిల్లాలో పలుచోట్ల అకాల వర్శ్షాలతో బొప్పాయి పంటలు దెబ్బతిన్నాయి. వర్శ్షాలకు పంట నేలకూలింది. దాదాపు పది లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. కారేపల్లి మండలంలో ఇలా పంటలు దెబ్బతిన్నాయి.అలాగే పలు జిల్లాల్లో అక్కడక్కడా మరోమారు అకాల వర్షాలు అన్నదాతను అతలాకుతలం చేశాయి. ఇప్పటికే కురిసిన భారీ వడగళ్ల వాన రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. మళ్లీ బుధవారం సాయంత్రం పలు జిల్లాలోని చాలా ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు చాలా వడగళ్లు పడ్డాయి. పంటలు దెబ్బతినగా, కోసి ఆరబోసిన వడ్లు మరోసారి తడిశాయి. జిల్లాలోని ఆయా గ్రామాల్లో కోసి కొనుగోలు సెంటర్లు, రోడ్లపై ఆరబోసిన వడ్లు వరదల్లో కొట్టుకుపోయాయి.

## కార్మికుల రెక్కల కష్టం జాతి సంపద

### కెటిఆర్ మేడే శుభాకాంక్షలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తున్నదని, వారి త్యాగం వెలకట్టలేనిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కార్మికుల త్యాగాలకు నివాళిగా, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని చెప్పారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మేడే స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచిందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక మేడే శుభాకాంక్షలు. మీ రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుంది, మీ త్యాగం వెలకట్టలేనిది. చారిత్రాత్మక మేడే స్ఫూర్తితో, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచింది. సింగరేణి శ్రామికులకు బోనస్‌లు, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలతో గౌరవించాం. టీ-స్ఆర్టీసీ కార్మికులకు జీత భత్యాల పెంపు, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించాం. ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు ఆర్థిక సహాయం, సంక్షేమ బోర్డులతో అండగా నిలిచాం. తెలంగాణను పారిశ్రామిక ఆదర్శంగా నిలబెట్టి, లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించాం. మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు, భద్రత కల్పించి సాధికారతను పెంచాం. కార్మికుల త్యాగాలకు నివాళిగా, మీ హక్కుల కోసం నిరంతరం పోరాడతాం. ఈ మేడే స్ఫూర్తితో కార్మిక ఐక్యత, సమానత్వం కోసం కలిసి నడుద్దాం!' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# కులగణనలో తెలంగాణ రోల్ మాడల్





(మొదటి పేజీ తరువాయి)

ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం, వర్గం ఉందని ఆయన వివరించారు. ఆయన చేసిన సర్వే 8 పేజీల ప్రశ్నావళి ద్వారా రూపొందించబడింది. ఈ సర్వేలో ప్రైవసీ యాక్ట్‌ను కూడా అనుసరించామని, 95 వేల మంది ఎన్యూమరేటర్లను నియమించి, సర్వే మానిటరింగ్ కోసం సూపర్ వైజర్లు నియమించామని తెలిపారు. సర్వేలో 3 శాతం మంది పాల్గొనకపోవడం వల్ల తిరిగి వారికి అవకాశం ఇచ్చామనీ, తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి మోడీకి రేవంత్ రెడ్డి సలహా ఇస్తూ...కేబినెట్ మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌ను రూపొందించండని ఆయన పేర్కొన్నారు. అలాగే, కుల గణనను సమాజానికి ఎక్స్-రే లాంటిదిగా భావించారు, దీనికి సంబంధించిన ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారు. మేము 57 ప్రశ్నలు 8 పేజీల ప్రశ్నావళిలో రూపొందించాం. ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచాము. కేవలం ఆయా కులాల పర్సంటేజ్ మాత్రమే ఇచ్చామని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కుల గణనకు ముందు వచ్చిన కేంద్రానికి అభినందనలు తెలిపారు. జనగణనతో పాటు- కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు. కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ- ఏర్పాటు- చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ- వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. అలాగే ఈ వ్యవహారమంతా ఏడాదిలోగా పూర్తి చేయించాలన్నారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు- చెప్పారు. మంత్రుల కమిటీ- ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరపున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము కులగణనపై దేశానికి మార్గదర్శకంగా నిలిచామని స్పష్టం చేశారు. దేశంలోని అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయని, కులగణన చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించాయని అన్నారు. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

## గుండెలను పిండేసే ఘటన..


- 10 రోజుల క్రితం మరణించిన బాలిక.. పదో తరగతిలో స్కూల్ టాపర్
- నిన్న వెలువడిన తెలంగాణ టెన్త్ ఫలితాలు
- ఈ ఫలితాల్లో స్కూల్ టాపర్‌గా నిలిచిన రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన బాలిక
- ఫలితాలకు ముందే విషాదం
- పరీక్షలు పూర్తయిన 13 రోజులకే తిరిగిరాని లోకాలకు విద్యార్థిని
- గుండెలవిసేలా రోదిస్తున్న బాలిక తల్లిదండ్రులు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బుధవారం తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు వెలువడిన విషయం తెలిసిందే. ఈ ఫలితాల్లో ఓ బాలిక స్కూల్ టాపర్‌గా నిలిచింది. కష్టపడి చదివి, పది ఫలితాల్లో స్కూల్ ఫస్ట్ వచ్చింది. అయితే, ఆమెను విధి వెక్కిరించింది. ఆ ఆనందాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి ఆమెను లేకుండా చేసింది. ఎందుకంటే పరీక్షలు పూర్తయిన 13 రోజులకు ఆమె తిరిగిరాని లోకాలకు వెళ్లింది. ఈ విషాద ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటుచేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ఆకుల రవి, రజిత దంపతుల కూతురు ఆకుల నాగచైతన్య అదే గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగిన పరీక్షలకు ఉత్సాహంగా హాజరైంది. అలా పరీక్షలు పూర్తయిన 13 రోజులకు ఆమె తీవ్ర అనారోగ్యానికి గురైంది. చివరికి ఆరోగ్యం క్షీణించి పరిస్థితి విషమించడంతో ఏప్రిల్ 17న చనిపోయింది. అయితే, బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఆమె 600 మార్కులకు గాను 510 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్‌గా నిలిచింది. కానీ, ఆ సంతోషాన్ని పంచుకునేందుకు కూతురే లేకపోవడంతో ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.

## కెటిఆర్‌కు లండన్ ఆహ్వానం

### ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్ఠాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు- ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు- భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటు-ందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ-ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీ-ఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చా-టొ-చ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

## తెలంగాణలో ఈ విశ్రాంత ఐఏఎస్, ఐపీఎస్‌లకు కీలక పదవులు

### ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్యకార్యదర్శిగా నియమితులైన విశ్రాంత ఐఏఎస్ శ్రీనివాసరాజు

### రాష్ట్ర నిఘా భద్రత విభాగం ప్రత్యేకాధికారి (ఓఎస్డీ) గా రిటైర్డ్ ఐపీఎస్ వీబీ కమలాసన్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పలువురు విశ్రాంత ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కీలక బాధ్యతలు అప్పగించింది. విశ్రాంత ఐఏఎస్ అధికారి కె.ఎస్. శ్రీనివాసరాజును ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శిగా నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో రెండేళ్లపాటు కొనసాగనున్నారు. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన శ్రీనివాసరాజు గతంలో సుదీర్ఘకాలంపాటు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) జేఈవోగా బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా పదవీ విరమణ చేసిన శాంతి కుమారికి ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆమెను డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) వైస్ చైర్‌పర్సన్‌గా నియమించింది. అంతేకాకుండా, ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ జనరల్ (డీజీ)గా కూడా అదనపు బాధ్యతలు అప్పగించింది. శాంతి కుమారి స్థానంలో కె. రామకృష్ణారావు సీఎస్‌గా నియమితులైన విషయం తెలిసిందే.బుధవారం పదవీ విరమణ పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారి వి.బి. కమలాసన్ రెడ్డిని రాష్ట్ర నిఘా భద్రత విభాగం ప్రత్యేకాధికారి (ఓఎస్‌డీ)గా పునర్నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను ఆయనకు ప్రభుత్వం అప్పగించింది.ఇంతకుముందు ఆయన రాష్ట్ర ఔషధ నియంత్రణ విభాగం డైరెక్టర్ జనరల్‌గా, ఆబ్కారీ శాఖ సంచాలకుడిగా బాధ్యతలు నిర్వహించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 శుక్రవారం 2-5-2025

# కార్మిక హక్కుల దీక్షా దినం మేడే




## మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం, సిఐటియు చౌటుప్పల కమిటీల ఆధ్వర్యంలో గురువారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో జెండాలను ఎగురవేస్తూ మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు విచ్చేసి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మల్లెబోయిన సుగుణమ్మ కార్మికురాలు మరణించడంతో వారి కుటుంబానికి సీతారాములు చేతుల మీదుగా 10వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికుల దీక్ష దినం మేడే అని అన్నారు. అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉదృతం చేస్తామని నయా ఉదారవాద విధానాలను ప్రతికటిద్దాం అని పిలుపునిచ్చారు. మేడే ను ఒక పండగల కాకుండా దీక్ష దినంగా జరపాలని మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల, కార్పొరేట్ మతోన్మాదుల, దోపిడి దారుల అణిచివేతకు, వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడుతూ వర్గ ఐక్యతను సాధించి వర్గ పోరాటాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం కార్మిక వర్గ విజయానికి చిహ్నం అని అన్నారు. కార్మిక వర్గ ప్రతిఘటన వల్లనే ఎనిమిది గంటల పని దినం చట్టం చేయబడిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం లౌకిక ప్రజాతంత్ర మౌలిక విలువలను మట్టు పెట్టాలని చూస్తుందని అన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు. మతోన్మాద కార్పొరేట్ బిజెపి విధానాల వల్ల దేశంలో కుల, మత, ప్రాంతీయ, వైశ్యామ్యాలు, దురంకార దూరనులు



పెరుగుతున్నాయని అన్నారు. ఇవి కార్మిక వర్గా ఐక్యతకు విశాల కార్మిక ఉద్యమ ప్రయోజనాలకు అత్యంత ప్రమాదకరంగా మారాయి అన్నారు. ప్రత్యామ్నాయ భావజాలంతో కార్మిక వర్గం సంఘటితం కావడం హిందుత్వ శక్తులకు గిట్టడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక పెట్టుబడిదారీ అనుకూల, కార్పోరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రత్యేకించి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రజల ఆస్తుల ను ప్రైవేట్ పరం చేయరాదని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, రాజ్యాంగం ద్వారా పొందిన ప్రాథమిక హక్కులను నిలుపుకోవాలని అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మరింత పట్టుదలతో పోరాడుతూ మేడే అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు.. అనంతరం సిఐటియు రాష్ట్ర నాయకులు ఎండి పాషా అధ్యక్షతన పార్టీ ఆఫీసులో సభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, మాంద్ర శ్రీను, భవన కార్మిక సంఘం అధ్యక్షులు గుణముని రాములు, ప్రధాన కార్యదర్శి కలకుంట్ల శివ, నాయకులు నెలకంటి నరసింహ, బండారు నరసింహ, దండ అరుణ్ కుమార్, గోపగోని లక్ష్మణ్, ఎండి ఖయ్యూం, ఉష్కాగుల శ్రీనివాస్, గోశిక స్వామి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, ఉష్కాగుల రమేష్, ఎండి రేష్మ, తొర్పునూరి మల్లేశం, కందగట్ల ఆనంద్, చికూరి ఈదయ, జాజుల బిక్షపతి, గజ్జల రాజు, గుణముని స్వామి, గంగమ్మ, బావండ్లపల్లి స్వామి, సిహెచ్ పాండు, దాడి సురేందర్ రెడ్డి, బొడ్డు రాజు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ ఎస్ సి ఫలితాలలో కృష్ణవేణి విజయ కేతనం

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయ దుందుభి మోగించారు. దొంతరి శాలిని 559/600, యం.డి రబియ 556/600, వర్కాల రోహిత్ 550/600 సాధించగా, 25 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు, 51 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ ఉయ్యాల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినందుకు గాను పాఠశాల చైర్మన్ గుత్తా గోపాల్ రెడ్డి కవిత లు విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉయ్యాల రమేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలు జయప్రదం చేయండి

### చిరు వ్యాపారుల సంఘం చౌటుప్పల్



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మేడే ఉత్సవాలను చిరు వ్యాపారుల సంఘం చౌటుప్పల్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేడే ఉత్సవాలను చిరు వ్యాపారుల సంఘం ఉపాధ్యక్షులు మహమ్మద్ చాంద్ పాషా, చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం కోశాధికారి ముత్యాల గణేష్ కుమార్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపల్ గ్రంథాలయం పక్కన చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం, ఐ ఎన్ టి యు సి తరపున నిర్వహించిన మేడే ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామ్ చందర్, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ పాశం సంజయ్ బాబు, రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం, ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య, ఐఎన్టియుసి బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, ఐఎన్టియుసి మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్ లు హాజరయ్యారు. చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు బోదుల యాదగిరి జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పింజర వినోద్, గౌరవ అధ్యక్షులు అలిసేరి వీర్రాజు, బీరప్ప, శోభన్, యాదగిరి, శాంతమ్మ, శంకరమ్మ, పారిజాత, రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూనిక్యూ గ్రామర్ హై స్కూల్ సంచలనం

### పదికి పది శాతం మార్కులు సాధించిన విద్యార్థులు

### హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) :** పదవ తరగతి పరీక్షల్లో పదికి పది శాతం మార్కులు సాధించిన మేఘన,అఖిల్ యూనిక్యూ గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ, కరస్పాండెండ్ సత్యం విద్యార్థులను అభినందించారు, ఈ సందర్బంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందించి ఉత్తీర్ణులుగా తీర్చి దిద్దడంలో యూనిక్యూ గ్రామర్ హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులపై దృష్టి పెట్టీ ఉన్నత శిఖరాలను చేరేందుకు నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల క్రమశిక్షణలో ప్రత్యేక దృష్టిని పెట్టడంలో ఉపాధ్యాయులు తోడ్పతారని అన్నారు. పదవతరగతిలో పదికి పది శాతం మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారిని అభినందించారు.




# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

## దేశంలో జనగణన, కులగణన చేపట్టడం హర్షణీయం

### చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కదారి కల్పన యాదవ్

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: భారత ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో దేశంలో జనగణన, కులగణన చేపట్టడం హర్షణీయమని ప్రధాని నరేంద్ర మోడీ కి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... 1931 సంవత్సరం తర్వాత ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. అనేక పార్టీల ప్రభుత్వాలు హామీలు ఇచ్చాయి తప్ప ఆచరణలో చూపలేదు అని అన్నారు. కొన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో తప్పులు తడకగా కులగణన చేసి గొప్పలు చెప్పుకుంటున్న నాయకులు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక కులాలను, కొన్ని మతాలను లేకుండా కులగణనలో చూపించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాది చర్చిలు ఉన్నవి కానీ కులగణన లో రాష్ట్రంలో క్రిస్టియన్ ఒకరు కూడా లేకపోవడం గమనార్హం అని అన్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు కులగణన అని రాష్ట్ర ప్రజలకు అర్థమైందని అన్నారు. క్రిస్టియన్ లోకి మారిన వారిని ఎస్సీ లుగా గుర్తించకపోవడం ఎస్సీ, బిసి కులాల విద్యావంతులకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని అన్నారు. మైనార్టీలలో లక్షలాది మందిని లెక్కలోకి చూపకపోవడం మైనార్టీ ముస్లింలలో కులాలను చూయించకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనతో తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనగణన, కులగణన నిష్పక్షపాతంగా చేయించి అన్ని




మతాల, అన్ని కులాల అట్టడుగు వర్గాలకు న్యాయం జరిగే విధంగా జన గణన నిష్పక్షపాతంగా జరిగే విధంగా చేయాలని చౌటుప్పల్ బిజెపి పార్టీ కోరుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల కోసం కొన్ని వర్గాలకే న్యాయం జరిగే విధంగా చేసిన తప్పుల తడక కులగణనని ఎండ కట్టాలని భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు సూచిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ నేత, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఉబ్బు బిక్షపతి, బాతరాజు సత్యం, గొడుగు వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేశం గౌడ్, కడవేరు పాండు, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య యాదవ్, పర్నె శ్రీనివాస్ రెడ్డి, దిండు భాస్కర్, ఉష్కాగుల నాగరాజు, అమృతం దశరథ, పబ్బు కుమార్, కంచర్ల వెంకట్ రెడ్డి, బాతరాజు సంజీవ, ఓరగంటి భాను, గంజి నాగరాజు, గుండేపల్లి వెంకటరెడ్డి, ఇటికాల దామోదర్ రెడ్డి, వంగాల రమాకాంత్, బాతరాజు లింగస్వామి, తొర్పునూరి శ్రీశైలం, సన్నీ, బాతరాజు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ముందుచూపున్ననేత

### కులగణన డిమాండ్‌తో రాహల్ సత్తా తేలింది

### మోడీకి ఈ ఐడియా ముందే ఎందుకు రాలే

### కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి



హైదరాబాద్: రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కులగణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెల్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోడీ చెప్పాలన్నారు. కిషన్ రెడ్డికి ఇష్టం లేదు కదా అని వదిలేస్తారా..?.. ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం.. ముస్లింలు భారత దేశ పౌరులు కదా..? అని ప్రశ్నించారు. దేశంలో పుట్టిన హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు అంతా భారత దేశ బిడ్డలే కదా అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 2-5-2025


# విద్యార్థుల ప్రతిభను అభినందించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

## అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు ట్యాబులు బహుకరణ చేస్తానని కలెక్టర్ హామీ





క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: నాగర్ కర్నూల్ జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పదో తరగతిలో 550 మార్కులు పైగా సాధించి అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు చెందిన 27 మంది విద్యార్థులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, డిఇఓ రమేష్ కుమార్ లు గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు త్వరలోనే ట్యాబులు అందజేస్తామని కలెక్టర్ వెల్లడించారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల ఆశయాలను సహకారం చేయాలని సూచించారు. ఉన్నత విద్యకు కావలసిన సహాయ సహకారాలను అందిస్తానని కలెక్టర్ విద్యార్థులకు హామీ ఇచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 96.83 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో 13వ స్థానం నిలబెట్టినందుకు కలెక్టర్ విద్యాశాఖను ప్రధాన ఉపాధ్యాయులను తల్లిదండ్రులను విద్యార్థులను అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ...పదో తరగతి విద్యార్థుల జీవితంలో తొలిమెట్టు అని అత్యుత్తమ ప్రతిభతో అధిరోహించడం సంతోషించదగ్గ విషయమని, రానున్న ఉన్నత విద్యాను కూడా అధిరోహించాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి విద్యార్థి, విద్యార్థినీలు తమ జీవిత లక్ష్యాలను సాధించడానికి అనువైన అవసరమైన సమకూర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, నోడల్ అధికారి కుర్మయ్య, సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, వెంకటయ్య, ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పది ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

### 51 మందికి 51 ఉత్తీర్ణత

మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ :పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని హౌసింగ్ బోర్డ్ లో గల లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపి 100% ఉత్తీర్ణత సాధించినట్లు లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ కేకే జయరాజన్ తెలిపారు. గురువారం ప్రతిభ చూపిన చిన్నారులను ఆయన అభినందిస్తూ మాట్లాడారు. తమ పాఠశాలలో చదువుతున్న 51 మంది పరీక్షలకు హాజరుకాగా 51 మంది ఉత్తీర్ణత సాధించినట్లు అందులో 20 మందికి 500 కు పైగా మార్కులను సాధించినట్లు తెలిపారు. చదువుతోపాటు తమ పాఠశాలలో సామాజికపరమైన విషయాల్లో శిక్షణ ఇస్తూ అన్ని రంగాల్లో చిన్నారులను తీర్చిదిద్దుతూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేస్తూ ఉన్నామన్నారు. తమ పాఠశాల చదువుతున్న బి.సిరి 552/600 మార్కులతో, సిహెచ్. గ్రీష్మంత్ 551/600 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చూపిన చిన్నారులను పాఠశాల ఉపాధ్యాయులు సుజయ్ కుమార్, యారగాని ప్రసాద్, కలీం, రమేష్ తదితరులు అభినందించారు.

## నీరజ హైస్కూల్‌కు శత శాతం ఉత్తీర్ణత

### విద్యార్థిని అంజలికి ప్రోత్సాహక చెక్కు



మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ : నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి సమీపంలోని ఎఫ్సీఐ వద్ద ఉన్న నీరజ హైస్కూల్ పదవ తరగతి ఫలితాలలో శత శాతం ఉత్తీర్ణత సాధించి విశేష రికార్డు నమోదు చేసింది. ఈ సందర్భంగా పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 561 మార్కులతో టాప్ చేసిన విద్యార్థిని వి. అంజలికి రూ. 20,000ల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజు మాట్లాడుతూ, వంద శాతం ఉత్తీర్ణతతో జిల్లాలోనే ఉత్తమ స్థానం సాధించామని తెలిపారు. సాయి భవాని 541 మార్కులు, సిరి చందన 532 మార్కులు సాధించగా, మరో ఏడుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని వివరించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సైదయ్య, డైరెక్టర్ రమేష్, ఉపాధ్యాయులు మట్టయ్య, జనిపాష, శ్రీధర్, సూర్యమణి, శృతి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలను హైడ్రా పేరుతో భయబ్రాంతులకు గురి చేశారు

### మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



కూకట్ పల్లి, మే 01 (క్రైమ్ మిర్రర్) : ఓ వైపు కోర్టులు మొట్టికాయలు వేసినా రేవంత్ రెడ్డి సర్కారుకు బుద్ధి రాలేదు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నేడు కూకట్ పల్లి నియోజకవర్గం లోని నల్లచెరువును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు తో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కలిసి పరిశీలించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చివేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారే తప్ప ఉపయోగపడే పని ఏమీ చేయలేదని విమర్శించారు. నల్లచెరువు సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని చెరువు ఉన్న విస్తీర్ణంలో మాత్రమే చేసుకోవాలని అన్నారు. సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో చెరువు విస్తీర్ణం ఏడు ఎకరాలు మాత్రమేనని మిగతాదంతా పట్టాభూమి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇక్కడ బాధితులకు ఎటువంటి న్యాయం చేస్తారో చెప్పి ఆ తర్వాత పట్టా భూముల్లో తవ్వకాలు చేపట్టాలని హితవు పలికారు. గతంలో తన భూమి ఎక్కడ పోతుందో అని ఓ మహిళ ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు సైతం పాల్పడిందని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజల న్యాయం చేయాలని అన్నారు. పేదల భూములను లాక్కున్నా, కూల్చివేయడానికి ప్రయత్నించిన ఖబర్దార్ అని ఎంపీ ఈటెల రాజేందర్ హెచ్చరించారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను బాధితులకు అందజేత




వాజేడు, మే 01, (క్రైమ్ మిర్రర్ న్యూస్): ములుగు జిల్లా వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొద్ది రోజుల క్రితం మొబైల్ ఫోన్ లను పోగొట్టుకున్న నలుగురు బాధితులు వాజేడు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వారి మొబైల్ లను ట్రేస్ చేసి రికవరి చేసుకొని తిరిగి బాధితులకు మొబైల్ లను ఎస్ఐ రాజ్ కుమార్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. మొబైల్ లను పోగొట్టుకున్న బాధితుల వివరాలు ఈశ్వరి కి చెందిన వివో మొబైల్ విలువ 16 వేలు, రాజబాబు కు గల రియల్ మీ మొబైల్ విలువ 15 వేలు, శ్రీనివాస్ రియల్ మీ మొబైల్ విలువ 15 వేలు, కోటేష్ రెడ్ మీ మొబైల్ 14 వేల రూపాయలు విలువ గల మొబైల్స్ అన్నింటిని తిరిగి బాధితులకు అందజేశారు. అనంతరం ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా బాధితులు తమ మొబైల్ ఫోన్ లను పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించవలసిందిగా కోరారు.

## మాజీ సీఎం కేసీఆర్ కి పెళ్లి పత్రికను అందజేసిన సుర్వి యాదయ్య గౌడ్



సంస్థాన్ నారాయణపుర్, మే 01(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ కుమారుడు సుర్వి అనిల్ గౌడ్ వివాహం 04 తేదీన ఆదివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా బాలాజీ ఫంక్షన్ హాల్ భూదాన్ పోచంపల్లి లో జరిగే వేడుకకు మాజీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. ఆహ్వానాన్ని మన్నించి తప్పకుండా వివాహ వేడుకలకు హాజరవుతానని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు.



## కార్మికుల హక్కుల కోసం పోరాడాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు

వాజేడు, మే 01, (క్రైమ్ మిర్రర్ న్యూస్): కనీస వేతనాలు అమలు చేయటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కార్మికుల హక్కుల కోసం పోరాడాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పార్టీ జెండా ఎగరవేసి మే డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని 40 గ్రామాలలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కార్మికుల చట్టాలను అమలు చేయకుండా సవరించాలని చూస్తున్నారని, పోరాడి సాధించుకున్న చట్టాలను, ప్రభుత్వాలు సవరణలు చేయాలనీ చుస్తే ఉరుకునేది లేదని, కార్మికుల హక్కుల కోసం పోరాడాలని, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయటం లేదని, పెన్షన్ లు, ఎన్స్యూరెన్స్ లు కూడా అమలు చేయటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జెజ్జరి దామోదర్, బచ్చుల కృష్ణబాబు, బచ్చల సౌమ్య, శాంతకుమారి, ఆదినారాయణ, శాంత, ప్రవీణ, రమాదేవి, తదితరలు పాల్గొన్నారు.

## నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన ఎం.హేమలత


### న్యాయమూర్తికి స్వాగతం పలికి ఘనంగా సన్మానం


పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సిబ్బంది, న్యాయవాదులు



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 01: మెదక్ జిల్లా నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కరీంనగర్ నుండి బదిలీపై వచ్చిన నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జిగా హేమలత కి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన హేమలతను నర్సాపూర్ కోర్ట్ సిబ్బంది, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, బార్ అసోసియేషన్, న్యాయవాదలు, పోలీస్ కోర్ట్ కానిస్టేబుల్స్ ఘనంగా స్వాగతం పలికిన అనంతరం బొకే అందించి శాలువాతొ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ.. న్యాయస్థానంలో సివిల్ క్రిమినల్ కేసులను కోర్టు ద్వారా పరిష్కారం చేయుటకు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది సంపూర్ణ సహకారాన్ని అందించాలని అన్నారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి గా బాధ్యతలను ఆమె స్వీకరించారు. తర్వాత కోర్టు బెంచ్ ప్రారంభించి పలు కేసులలో న్యాయవాదుల వాదోపవాదాలు న్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాఘవేందర్, ఏజీపీ సుధాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస్ గౌడ్, డి. శ్రీధర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఏ.అంజిరెడ్డి, ఎం.డి. ఇక్బాల్ అలీ జాఫర్, ఎం. శంకర్ రెడ్డి, బి. స్వరూప రాణి, కే. ప్రకాష్, ఆర్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, ఆనంద్ కుమార్, ప్రభు, మానయ్య, రాజు నాయక్, నాగరాజు, సాయి, ఎం.డి ఆరిఫ్, రవి నాయక్, కోర్టు సూపరింటెంట్ ఎం.డి జలీల్ హైమద్, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్లు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి





కోచ్ ఉయిక నవీన్(ఎంఏ,ఎంపిఈడి) : వాజేడు, మే 01, (క్రైమ్ మిర్రర్ న్యూస్): తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మర్ క్రీడల క్యాంప్ ను ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడల అధికారి తుల రవి ఆదేశాలతో వాజేడు మండలంలోని కోయవీరాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగాణంలో వాలీబాల్ ఫిట్ నెస్ పై 14 సంవత్సరాల లోపు ఉన్న బాల, బాలికలకు వేసవి క్రీడల శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోచ్ ఉయిక నవీన్ తెలిపారు. ఈ సమ్మర్ క్రీడా క్యాంప్ ను ఈనెల 1వ తేదీ నుండి జూన్ 6 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంప్ లో పాల్గొన్న బాల, బాలికలకు జిల్లా కలెక్టర్, క్రీడల అధికారి చేతులమీదుగా సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి గల తల్లిదండ్రులు మీ చిన్నారులను సమ్మర్ క్రీడా క్యాంప్ లో పాల్గొనేల ప్రోత్సహించాలని కోరారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శుక్రవారం 2-5-2025

# మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా మజ్జిగ పంపిణీ

## ఎస్ఎస్సి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు చిరు సన్మానం

## ఆధ్యాత్మిక వేత్త, మనీ ట్రైనర్, టారో జ్యోతిష్యం ప్రసాద్ సహకారంతో కార్యక్రమం.

నల్లగొండ(క్రైమ్ మిర్రర్):- స్థానిక నల్గొండ హైదరాబాదు రోడ్ లో గల వివేకానంద విగ్రహం వద్ద, అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, ప్రారంభించిన చలివేంద్రం వద్ద మేడే సందర్భంగా గురువారం ఆధ్యాత్మిక వేత్త, మనీ ట్రైనర్, టారో జ్యోతిష్యం హెచ్కె. ప్రసాద్ సహకారంతో, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్ఞాన రహస్యాలు ప్రసాద్ పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు.. అలాగే ఎస్ఎస్సి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రుల సమక్షంలో సన్మానించారు.. ఈ సందర్భంగా విద్యార్థులు వాళ్ల తల్లిదండ్రుల కృషిని గుర్తు చేసుకున్నారు.. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.. ఈ




సందర్భంగా అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ సురకారపు యాదగిరి గౌడ్, కోశాధికారి పాలకూరి నర్సింహ గౌడ్ మాట్లాడుతూ, మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా, అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు మంచినీటితో పాటు మజ్జిగ పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందన్నారు. పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సన్మానం చేయడం వల్ల, వారు రాబోయే రోజుల్లో ఇంకా బాగా చదువుకొని ప్రయోజకులు అవుతారనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని సంస్థ సభ్యుల నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే సమాజానికి నా వంతుగా నేను కూడా సేవ చేస్తానని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మజ్జిగ పంపిణీకి తమ వంతు సహకారం చేసిన ధ్యాన రహస్యాలు వ్యవస్థాపకులు హెచ్కె ప్రసాద్, అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా సమాజానికి ఏదో ఒక విధంగా తమకు తోచిన సహాయం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కంచర్ల రఘురాం రెడ్డి, దోనాల లింగారెడ్డి, కట్టెబోయిన సంజీవ యాదవ్, చర్లపల్లి అశోక్, అయితరాజు ప్రసాద్, ఇటికాల సైదులు, మందడి రామిరెడ్డి, యలిజాల శంకర్, దేప నవీన్ రెడ్డి, తుమ్మలపల్లి మహేష్, బూతరాజు సైదులు, నాగేంద్ర చారి బ్రదర్స్, ఆదిమల్ల దేవేందర్, శివశంకర్, గోపాల్, మహమ్మద్ జాని పాల్గొన్నారు.



## మర్రిగూడలో ఘనంగా మేడే ఉత్సవాలు

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధి వ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని, సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి అన్నారు. మర్రిగూడ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో, జరిగిన మేడే కార్యక్రమంలో సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారి వర్గాల ప్రయోజనాల కోసం పనిచేస్తూ కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధి వర్గాల ప్రయోజనాలను పట్టించుకోవడంలేదన్నారు.. ఈ వర్గాల ప్రయోజనం కోసం మనం పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్, కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్, ఎరుకల నిరంజన్, ఆకుల రఘుమయ్య, ఎరుకల యాదయ్య, అయితగోని వెంకటయ్య, కౌన్సిల్ సభ్యులు జక్కల అంజయ్య, ఇస్కిల్ల మహేందర్, ఆకుల వెంకట్రామ్, అల్వాల నరసింహ, శిరసవాడ నరసింహ, బాలయ్య, కొట్టం యాదయ్య, ఇస్కిల్ల మహేందర్, లింగయ్య, కర్నాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో కొండకల్ విద్యార్థుల ప్రభంజనం

### మండల స్థాయి మొదటి మరియు రెండవ స్థానాలు కైవసం చేసుకున్న కొండకల్ పాఠశాల విద్యార్థులు

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : పదవ




కోడి హన్సిక మార్క్ 557, జడ్.పి.హెచ్.ఎస్ కొండకల్ శంకర్పల్లి మండలం



ఎస్. దేవ్ వర్ధన్ మార్క్ 544. జడ్పిహెచ్ఎస్ కొండకల్

తరగతి ఫలితాల్లో శంకర్‌పల్లి మండలం లోని కొండకల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ ఫలితాల్లో కోడి హన్సిక 557 మార్కులు, దేవ్ వర్ధన్ 544 మార్కులతో మండలంలో వరుసగా మొదటి మరియు రెండవ స్థానాలను కైవసం చేసుకున్నారు. విద్యార్థుల ఈ ఘనతతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు జీవన జ్యోతి, ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీవన జ్యోతి మాట్లాడుతూ, "విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని మంచి స్థాయిలో నిలబడినప్పుడు, గెలుపు అనుభూతిని విద్య ఇచ్చే గురువులు మాత్రమే ఆ లోతులో ఆనందించగలరు," అని అన్నారు. ఈ ఫలితాల ద్వారా కొండకల్ గ్రామ పాఠశాల రికార్డులు సృష్టించడమే కాకుండా, ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలిచింది.

## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి పీఏ రిసెప్షన్ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:చేవెళ్ల పార్లమెంటు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి పీఏ కుల్కచర్ల మండల ఇన్చార్జ్ మూడవత్ రోహిత్ దంపతుల రిసెప్షన్ లో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వది శుభాకాంక్షలు తెలిపారు.ఈ రిసెప్షన్ కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ఎమ్ నారాయణ,దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ కుల్కచర్ల మండల అధ్యక్షులు చింతకాయల జంగయ్య, పరిగి నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ పి.భాస్కర్, ముజాహిద్పూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమలింగం, కుస్మసముద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుర్ర బాబు,పార్టీ యువ నాయకులు అజయ్ నాయక్, బొమ్మిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రామకృష్ణ, రవి,శ్రీధర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యను పరిష్కరించాలి

### మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి
### ఎండిఓకు వినతి పత్రం సమర్పించిన పిల్డ్ అసిస్టెంట్లు



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ గ్రామీణాభివృద్ధి శాఖ యందు పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కుల్కచర్ల మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్ గారికి ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షులు కురుంపల్లి నర్సింహులు గౌడ్,వికారాబాద్ జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ప్రధాన కార్యదర్శి జంబు వెంకటయ్య గురువారం ఫీల్డ్ అసిస్టెంట్ లతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత 20 సంవత్సరాలుగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ గ్రామీణ అభివృద్ధి శాఖ యందు పనిచేస్తున్నామని అన్ని స్థాయిల ఉద్యోగుల మాదిరిగా ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా ఎప్టిఈ లుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు తెలిపారు.అలాగే పిల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం నెలకు 25000/- వేలు రూపాయలు ఇవ్వాలని,ఫీల్డ్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డులు ఇచ్చి వారు విధి నిర్వహణలో మరణిస్తే వారి కుటుంబానికి 15 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఫిబ్రవరి నుండి పెండింగ్లో ఉన్న వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, ఉపాధ్యక్షులు జే రఘురాములు, ఫీల్డ్ అసిస్టెంట్ల మహిళా అధ్యక్షురాలు అనితరెడ్డి,ఎం యాదయ్య లింగంపల్లి,కే రాంజీ కుల్కచర్ల,డి చిన్న రాములు ముజాహిద్పూర్,బీరప్ప చెల్లాపూర్,కే కిషన్ చౌడాపూర్,కే నర్సింలు గౌడ్ బండవెల్కిచర్ల,సి వెంకట్ రాములు సాల్వీడ్,పి శ్రీనివాస్ రాంనగర్,కేశవులు అనంతసాగర్,ఎస్ వెంకటయ్య బొమ్మిరెడ్డిపల్లి,సి రాజు తిరుమలాపూర్,జి భీమయ్య కుస్మసముద్రం,కే కేశవులు రామిరెడ్డిపల్లి,కే వెంకటయ్య వీరాపూర్,కే రూప్ సింగ్ అడవివెంకటాపూర్,కే రెడ్యానాయక్ మక్తవెంకటాపూర్,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ తిరుమలహిల్స్‌లో బీఆర్ఎస్ నాయకుల గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమం




గండిపేట్(క్రైం మిర్రర్): గుడ్‌మార్నింగ్ మణికొండ పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పుప్పాలగూడలోని తిరుమల హిల్స్ పరిసర ప్రాంతం ప్రజలను కలుసుకోని స్థానిక సమస్యల సేకరణ నిర్వహించారు. రోడ్డు నెంబర్ 14 పందెం వాగు వరకూ విస్తరించి ఉండగా బఫర్ జోన్ రహదారి స్థలాన్ని రాజకీయ పరపతితో రిజిస్టర్ చేయించుకోని అడ్డుగా గోడ కట్టడం వల్ల ఆ పక్కనే మట్టి దిబ్బల మూలంగా వర్షాకాలంలో పై నుంచి వచ్చే వరద నీరు సాఫీగా వాగులోకి వెళ్లడానికి అవకాశం లేనందువల్ల అట్టి వరద నీటికి కొన్ని అపార్ట్‌మెంట్లు ముంపుకు గురవుతున్నాయన్నారు. రహదారికి అడ్డుగా కట్టిన స్థలంలో నాలుగు ఇంచుల నీటి సరఫరా పైపులైన్ ఉందన్నారు. మంచినీటి సరఫరా సరిగ్గా లేకపోవడంతో బోరింగ్‌లలో నీటిమట్టం లేనందువల్ల ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధార పడుతున్నామని ఇదే సాకుగా వారు నిలువు దోపిడి చేస్తున్నారని వాపోయారు. రోడ్డు నెంబర్ 14 చివరలో విద్యుత్ సరఫరా సరిగ్గా లేదని పై పెచ్చు వీధి దీపాలు వెలగడం లేదని చిమ్మచీకటిలో బయటకు రావడానికి స్థానికులు జంకుతున్నారన్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనులు సక్రమంగా సరి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, బుద్దోలు బాబు, బండమీది మల్లేష్, రాజేంద్రప్రసాద్, భానుచందర్, సుమనళిని, యాలాల కిరణ్ డిమాండ్ చేశారు.



## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా జిల్లా టాపర్ కార్తీక్ కు సత్కారం

### సాధారణ విద్యార్థి అసాధారణ విజయం

### విజేత విద్యార్థికి ఎమ్మెల్యే అభినందనలు, హామీ

గండిపేట్ : (క్రైమ్ మిర్రర్ ) : సాధారణ కుటుంబం నుండి వచ్చి కృషితో ముందుకెళ్తున్న విద్యార్థులు రాష్ట్రానికి గర్వకారణమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ గణేష్‌నగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి విద్యార్థి పాపిశెట్టి కార్తీక్, ఈ సంవత్సరం రంగారెడ్డి జిల్లాలో టాప్ ర్యాంకు సాధించడంపై ఆయనను అభినందించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, సైన్స్ ఉపాధ్యాయుడు మాణిక్యంరెడ్డి గురువారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, విద్యార్థి కార్తీక్‌ను ప్రత్యేకంగా అభినందించి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తగిన వనరులు, సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి ప్రతిభావంత విద్యార్థికి మేము అండగా నిలబడతాం. కార్తీక్ వంటి విద్యార్థులు పాఠశాలల గౌరవాన్ని పెంచుతున్నారు అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.....

## మణికొండలో నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం

గండిపేట్(క్రైం మిర్రర్): జన గణనతో పాటు కుల గణన కూడా నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం మణికొండ మున్సిపాలిటీ మర్రి చెట్టు సర్కిల్ వద్ద బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కుల గణన చేయించడం ప్రధాని నరేంద్రమోదీ సమర్థ పాలనకు, సాహసోపేతమైన నిర్ణయాలకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అంజన్‌కుమార్‌గౌడ్, జిల్లా కౌన్సిల సభ్యులు చిలుకూరి బీరప్ప, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు జె.సిద్ధప్ప, మహిళా మోర్చా అధ్యక్షులు అనిత, మాజీ కోఆప్షన్ సభ్యులు జై, లక్ష్మి, పద్మజా, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బి.శివకుమార్, మణికొండ మున్సిపాలిటీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు బి.శంకర్, ఓబీసీ మోర్చా కార్యదర్శి రేఖ, ఆనందరావు, మాజీ వార్డు సభ్యులు డి.రాజేష్, మధు, ఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# జగతి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటది

**ఒక కమ్యూనిస్టు లక్ష మందితో సమానం..ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న ..సమాజానికి ఎర్రజెండా అవసరం...జూలకంటి**

**మిర్యాలగూడలో మేడే భారీ ప్రదర్శన ..ఎర్రమయంగా మారిన ఉద్యమాల గడ్డ**





**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :**జగతి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటదని, ఒక కమ్యూనిస్టు లక్ష మందితో సమానమని, నోటుకు బిర్యానీ ప్యాకెట్ కు అమ్ముడుపోని వారే నిజమైన కమ్యూనిస్టులని ఎమ్మెల్సీ ప్రజా గాయకుడు గోరేటి వెంకన్న అన్నారు. మే డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడలో భారీ ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి శకుంతల థియేటర్ బస్టాండు మీదుగా రాజీవ్ చౌక్ వరకు కోలాటాలు, బాణసంచులు కాల్చుతూ భారీ ప్రదర్శన చేశారు. రాజీవ్ చౌక్ వద్ద జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎర్రజెండా అంటేనే పేదల పార్టీ అని నిరంతరం పేదల కోసం పోరాటాలు ఉద్యమాలు చేస్తుంటుందని అలాంటి పార్టీలో కార్యకర్తలుగా పనిచేయడం నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఒక్కొక్క కార్యకర్త లక్ష మందితో సమానమని చెప్పారు. కొన్ని పార్టీలు నోట్లు బిర్యానీ ప్యాకెట్ ఇచ్చి జన సమీకరణ చేసి గొప్పలు చెప్పుకుంటారని కానీ కమ్యూనిస్టు పార్టీ సభలకు మాత్రం ప్రజలు స్వచ్ఛందంగా వస్తారని తెలిపారు. ఎర్రజెండాను చూస్తేనే అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతాయన్నారు. ప్రజలు ఉన్నంతవరకు వారి సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా పనిచేస్తుందని తెలిపారు. ఎప్పటికైనా ఈ సమాజానికి ఎర్రజెండా అవసరం ఉంటుందని కమ్యూనిస్టు పార్టీ ప్రత్యామ్నాయమని చెప్పారు. అనంతరం పాటలతో ఉత్తేజపరిచారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో 80 శాతం మంది ప్రజలు పేదరికంతో అల్లాడుతున్నాయని పాలకులే ఈ విషయాన్ని పదే పదే గుర్తు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు పేదల కష్టాలు తీర్చాల్సిన పాలకులు పేదలను మరింతగా పేదరికంలో నెత్తివేస్తుయన్నారు. దేశానికి యుద్ధం కాదని దేశ ప్రజలకు శాంతి అవసరం అని అన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి తమ హక్కులను, చట్టాలను సాధించుకున్నారని కానీ ఇప్పటి ప్రభుత్వాలు వాటిని రద్దు చేసే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. చట్టాలను కాలరాసి కొత్త చట్టాలు తీసుకొచ్చి కార్మిక లోకానికి తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 8 గంటల పని విధానం కార్మికుల హక్కు అని దానిని రద్దు చేస్తే కార్మికు లోకం ఉవ్వెత్తున ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. దేశ సంపదను పేద ప్రజలకు పంచాల్సిన ప్రభుత్వాలు బడా కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతూ దోచుకొతింటున్నారని ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా పాలకుల విధానాలను విసిగిపోయి ప్రజల తిరుగుబాటు చేస్తున్నారని ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా వైపే ప్రజలు చూస్తున్నారని అనేక దేశాలను ఉదాహరిస్తూ గుర్తు చేశారు. నోట్లు సీట్ల కోసం ఎర్రజెండా ఎప్పుడు పని చేయలేదని పేదల సమస్యల పరిష్కారంతోపాటు వారి అభివృద్ధి కోసం రాజీలేని పోరాటాలు చేస్తుందని చెప్పారు. సమాజంలో మనుషులను మనిషిగా మనుషులుగా చూడాలని కులం మతం పేరిట వారిలో విద్వేషాలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ప్రభుత్వాలపై విమర్శించారు. ఈ దేశానికి బిజెపి ఆర్ఎస్ఎస్ ఎంతో ప్రమాదకరమని, చరిత్రను వక్రీకరించి అబద్దాలతో రాజకీయం చేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం దేశ ప్రజలపై ఉందన్నారు. నిజాయితీ నిబద్ధతో పనిచేసే ఎర్రజెండా నాయకులు ఓట్లు రాలేదని ఏనాడు సిగ్గుపడలేదని, ఎర్ర జెండాకు ఓట్లు వేయని వారు సిగ్గుపడాలని చెప్పారు. దోపిడి ఉన్నంతవరకు పేద ప్రజల కోసం ఎర్రజెండా పోరాటాలు ఉద్యమాలు చేస్తుందనలన్నారు. మే డే స్ఫూర్తితో పాలకుల విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లె వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావాండ్ల పాండు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు,గాదె పద్మ, పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రేమిడల పరశురాములు రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి,ఆయూబ్, సీతారాములు, అంజాద్, ఆయా కార్మిక సంఘాల నాయకులు బీఎం నాయుడు, కోడి రెక్క మల్లయ్య, శ్రీను, వేణు, రాంచంద్రు, శ్రీనివాస్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, అరుణ, గోవర్ధనా, మాధవరావు కార్మికులు పాల్గొన్నారు.



## ప్రజల గుండెల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి

**బస్సు పున: ప్రారంభంతో హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు**

క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి: జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోనీ నంచర్ల నుండి దికొండ వరకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో నూతనంగా ఏర్పాటు చేసిన %=ఞజ% బస్సును బుధవారం రోజున విప్ లక్ష్మణ్ కుమార్ జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల నాయకులు,అధికారులతో స్వయంగా బస్సులో ప్రయాణించి ప్రయాణికులతో మాట్లాడారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ..ముందుగా అందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, నంచర్ల నుండి దికొండ వరకు నడపనున్న నూతనంగా %=ఞజ% బస్సును ప్రారంభించేందుకు చాలా సంతోషంగా ఉందని,గత ప్రభుత్వంలో ఉన్న పాలకులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ఇట్టి సమస్య గురించి కనీసం పట్టించుకోలేదని ఇక్కడి గ్రామస్థులు చెప్పడం జరిగిందని,బస్సు కావాలని నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే జిల్లా సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో,%ణవీ% గారితో,%=వీ% గారితో మాట్లాడి బస్సును ప్రారంభించడం జరిగిందని,గ్రామస్థులు అందరూ ఇట్టి బస్సును వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, ఓరగల శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి, అమీరి శెట్టి లక్ష్మీనారాయణ, తోట మల్లేశం, దీకొండ మహేందర్, రాజ్ కుమార్, కట్ల సత్తయ్య, బుర్ర తిరుపతి, సంపత్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో 139వ మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లి చౌరస్తాలో రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి, మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ చందు జెండా ఆవిష్కరించారు. రాజేంద్రనగర్ చౌరస్తాలో ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్ జెండా ఎగరవేశారు. బుద్వేల్ పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర నాయకులు కంట్రోల్ కమీషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్‌రావు జెండా ఆవిష్కరించారు. మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్తం సమ్మెను జయప్రదం చేయాలని అన్ని రంగాల్లో పని చేసే కార్మికులకు పిలుపునిచ్చారు.

## తుంగపాడు, యాద్గార్‌పల్లిలో మేడే జోష్..ఐఎన్టీయూసీ జెండా ఆవిష్కరణ



మిర్యాలగూడ , క్రైమ్ మిర్రర్ :మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) సందర్భంగా మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు, యాద్గార్‌పల్లి గ్రామాల్లో హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, హమాలీ యూనియన్ అధ్యక్షుడు కంచుగట్ల లింగయ్య యాదవ్, నక్క నాగేష్ లతో పాల్గొని జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, “కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ మరియు ఐఎన్టీయూసీ ఎప్పటికీ అండగా ఉంటాయి. కార్మిక వర్గం అభివృద్ధే సమాజ ప్రగతికి బలమైన బాట” అని తెలిపారు.కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ, హమాలీ యూనియన్ నేతలు బంటు రామచంద్ర, నాగిరెడ్డి, వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు సుదిరెడ్డి శేఖర్ రెడ్డి, కారంపూడి రవి, మచ్చ వెంకన్న, బలరాం, కర్ణకార్ , శ్రీహరి, బొజ్యా, రేమదాల శ్రీనివాస్,యాదగిరి, గోపి, ఎడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సన్న రకం వడ్లతో పాటు ప్రతి మిల్లరు 5 వేల బస్తాల దొడ్డు వడ్లు విధిగా దించుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు సూచించారు.

**గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో మిల్లర్లు మిల్లు అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు.**

వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి... వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యాసంగి సీజన్లో సన్నవడ్లతో పాటు కొంతమంది రైతులు దొడ్డు వడ్లు సైతం పండించారని ఇది దాదాపు జిల్లాలో దాదాపు 1.40 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉంటుందన్నారు. అందువల్ల సన్న వడ్లతో పాటు ప్రతి మిల్లు 5000 బస్తాల దొడ్డు రకం వడ్లు తీసుకోవాలని సూచించారు. లేని పక్షంలో నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా బాయిల్డ్ రైస్ మిల్లులకు 60 శాతం దొడ్డు రకం, 40 శాతం సన్న రకం వడ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మిల్లర్లు తమ మిల్లుకు వచ్చిన ధాన్యాం లోడ్ ను త్వరగా దించుకొని లారీలను తిరిగి పంపించాలని ఆదేశించారు. ధాన్యం తీసుకోవడానికి మిల్లర్లు అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. డిఫాల్ట్ అయి ఉన్న మిల్లర్లు 25% బ్యాంక్ గ్యారంటీ అఫిడబిట్ విధిగా ఇవ్వాలని అదేవిధంగా డిఫాల్ట్ లేని మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారంటీ కచ్చితంగా ఇవ్వాలని సూచించారు. గత సీజన్ సంబంధించి సీఎంఆర్ రైసు ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలని ఇప్పటివరకు జిల్లా నుంచి 56శాతం పూర్తికాగా ఇంకా 44 శాతం ఇవ్వాల్సి ఉందని తెలియజేశారు.జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్ డిఎం జగన్మోహన్, మిల్లర్ అసోసియేషన్ సభ్యులు, మిల్లు యజమానులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మే డే కార్యక్రమాలు



గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ మండల పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో గురువారం మేడే కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతం రామ్‌చరణ్ ఆయిల్ మిల్ సమీపం, డంపింగ్ యార్డు నుంచి 50 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఆరాంఘర్ నుంచి శివరాంపల్లి దానమ్మ జోపిడి, ఉద్దెంగడ్డ మీదుగా కాటేదాన్ సీఐటీయూ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది.

అనంతరం కాటేదాన్ సీఐటీయూ ఆఫీసులో జెండాను ఆవిష్కరించి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్‌లు ముఖ్యఅతిథులుగా హజరైయ్యారు. వారు మాట్లాడుతూ మే డేను ఒక పండుగలాగా కాకుండా దీక్ష దినంగా జరపాలని మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడి దారి కార్పొరేటు, మతోన్మాద దోపిడి దాడులు, అణిచివేతలో వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ వర్గ ఐక్యతను సాధించి వర్గ పోరాటాలను ఉధతం చేస్తూ అమెరికాలోని చికాగో నగరంలో 1886 మే 1న జరిగడిన సమ్మె వల్ల ఎనిమిది గంటల పనిదినం చట్టం చేయబడిందన్నారు. ఆనాటి పాలకుల కుట్రలు, కుతంత్రాలతో అనేక మంది కార్మికులు చనిపోయారన్నారు. ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ తమ విధులు బహిష్కరించి అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. దోపిడి వ్యవస్థను కూల్చడం కోసం దోపిడి నుంచి విముక్తీ కలిగించే ప్రత్యామ్నాయంగా సమాజాన్ని నిర్మించడంలో సీఐటీయూ కీలక పాత్ర పోషిస్తూ కార్మిక వర్గ చైతన్యాన్ని చేస్తుందన్నారు. అన్ని రంగాల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘం సీఐటీయూ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం కురుమయ్య, భాస్కర్, బచ్చలకూర స్వామి, వెంకటయ్య, ఎస్.మోహన్, ఎం.జంగయ్య, రాజు, మొగులయ్య, బాలకష్ణ, మోహన్, ముజీబ్, విక్కీసింగ్, శ్రీనివాస్, బలరాం, శంకర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
**విలేకరులు కావలెను**
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188




## నాటు సారా పట్టుకున్న మర్రిగూడ పోలీసులు..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** నమ్మదగిన సమాచారం మేరకు మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి వారి సిబ్బందితో కలిసి, దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన, జిల్లా యాదయ్య, పాల్వాయి సైదమ్మల ఇండ్లల్లో, నాటుసారా అమ్ముతున్నారనే సమాచారం మేరకు, తనిఖీ నిర్వహించిన పోలీసులు సుమారుగా 4 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు, ఇల్లీగల్ దందాలపై కఠిన చర్యలు ఉంటాయని, తప్పుడు మార్గంలో నడవద్దని సూచించారు.. నాటు సారా, బెల్టు షాపుల నిర్వహణపై చర్యలు తప్పవని హెచ్చరించారు.. ఈ తనిఖీలో మర్రిగూడ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# తై బజార్ కథ మణికొండలో ముగిసిన ముచ్చటే..

## 2014 వీధి వ్యాపారుల చట్టంతో తై బజార్ పేరిట అక్రమార్జనకు చెక్

## వీధి వ్యాపారుల పేరిట రోడ్లపై డబ్బాలు పెట్టి అద్దెకు ఇవ్వడం నేరం

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండలో తై బజార్ కథ ముగిసిన ముచ్చటగా మారిందని మణికొండ మున్సిపాలిటీ ది సిటిజన్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులు వెల్లడిస్తున్నారు. అక్రమంగా డబ్బాలకు అనుమతి ఇచ్చి వారి దగ్గర డబ్బులు వసూలు చేయడం అంతకన్నా పెద్ద నేరం మరోకటి లేదన్నారు. వీధి వ్యాపారుల చట్టంతో వీది వ్యాపారులకు ఊరట%-%బలరవంతపు వసూళ్లకు బంద్. ఏప్రిల్ 3 రోజున మణికొండ మున్సిపల్ కమిషనర్ తై బజార్ కి టెండర్ జారీ చేయడాన్ని పేపర్ ప్రకటన గావించిన వెను వెంటనే 4 ఏప్రియల్ రోజున తై బజార్ కి ముగింపు పలికి వీధి వ్యాపారుల చట్టం అమలు చేయాలని ది సిటిజన్స్ కౌన్సిల్ సంస్థ మణికొండ మున్సిపల్ కమిషనర్ ను, సి.డి.ఎం.ఏ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. వినతి పత్రాన్ని తుంగలో త్రొక్కి పట్టించు కోనందున మున్సిపల్ కమిషనర్, సి.డి.ఎం.ఏ, జిల్లా కలెక్టర్ లకి అడ్వకేట్ ద్వారా నోటీసులు జారీ చేయడం అట్టి లీగల్ నోటీస్ లకి కూడా స్పందించని కారణంగా ది సిటిజన్స్ కౌన్సిల్ తరపున హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. 2014 లో కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారులకు చట్ట భద్రత కల్పించాలన్న సదుద్దేశంతో పార్లమెంట్లో చట్టం చేసి అన్ని రాష్ట్రాలకు చట్టాన్ని అమలు చేయాలని సూచించిన నేపథ్యంలో అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2016 లో వీధి వ్యాపారులకు చట్ట బద్ధత స్కీమ్ ను విడుదల చేసి దాన్ని అమలు చేయాలని తగు సూచనలు చేస్తూ 2020 లో జీవో కూడా జారీ చేయడం జరిగిందన్నారు. చట్టాన్ని అమలు పరచాల్సిన అధికారులు, అనధికారులతో కుమ్మక్కై చట్టానికి తూట్లు పొడిచి చట్టబద్ధత లేని తై బజార్ పేరిట ఇష్టం వచ్చిన రీతిలో జవాబు దారీ తనం లేకుండా గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ వసూళ్లకు పాల్పడ్డారన్నారు. హైకోర్టులో దాకలు చేసిన రిట్ పిటిషన్ కి రాష్ట్ర ప్రభుత్వ మునిసిపల్ శాఖ అధికారుల తరపున కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండగా కావాలని సమయ పాలన గావిస్తూ మూడు వారాలుగా నాన్చుతూ హైకోర్టు వారికి జవాబు చెప్పవలసిన అవసరాన్ని అనుసరించి గత్యంతరం లేని పరిస్థితిలో వీధి వ్యాపార చట్టాన్ని అమలు చేయాలని మార్గదర్శకాలను సూచిస్తూ 26 ఏప్రియల్ రోజున సర్క్యులర్ జారీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెను వెంటనే వీధి వ్యాపారుల చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ది సిటిజన్స్ కౌన్సిల్ కోరుతున్నది. అంతేకాదు రానున్న రోజులలో కేంద్ర ప్రభుత్వ చట్టాన్ని అమలు చేయకుండా తై బజార్ పేరిట అక్రమార్జన పాల్పడినందుకు సి.బి.ఐ ని కూడా విచారించమని కోరడ మవుతుందనీ ది సిటిజన్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులు సీతారాం ధూళిపాళ, అందె లక్ష్మణ్ రావు, షేక్ ఆరీఫ్ మొహమ్మద్, ఉపేందర్నాధ్ రెడ్డి, దిలీప్ కక్కడ్, రామసుబ్బా రెడ్డి, సాగర్, బొడ్డు శ్రీధర్ లు వెల్లడిస్తున్నారు.




## మణికొండ ల్యాంకోహిల్స్‌లో ఉగ్రదాడికి నిరసనగా క్యాండిల్ ర్యాలీ

గండిపేట్(క్రైం మిర్రర్): కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మణికొండ పరిధిలోని ల్యాంకో హిల్స్ నుంచి మర్రి చెట్టు కూడలి వరకు శాంతి ర్యాలీ చేపట్టారు. గురువారం పాదయాత్రగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పాకిస్థాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రాంత అధ్యక్షులు శరద్‌సింగ్‌ఠాకూర్, ఉపాధ్యక్షులు శ్రీధర్ కర్ణాటపు, తెలంగాణ రియల్ ఎస్టేట్ సఫరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లూరు శ్రీనివాస్, చైర్మన్ బండ రాంరెడ్డి, ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు, కార్యదర్శి బొమ్ముఉపేంద్రనాథ్‌రెడ్డి, షేక్ ఆరిఫ్, బొడ్డు శ్రీధర్, విశ్వగురు ట్రస్ట్ వేణుగోపాల్, టీచర్స్ ఫెడరేషన్ విజయ్‌సింగ్, అమిత్ భరద్వాజ్‌లతో పాటు స్థానికులు పాల్గొన్నారు.


## నాటు సారా పట్టుకున్న మర్రిగూడ పోలీసులు..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** నమ్మదగిన సమాచారం మేరకు మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి వారి సిబ్బందితో కలిసి, దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన, జిల్లా యాదయ్య, పాల్వాయి సైదమ్మల ఇండ్లల్లో, నాటుసారా అమ్ముతున్నారనే సమాచారం మేరకు, తనిఖీ నిర్వహించిన పోలీసులు సుమారుగా 4 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు, ఇల్లీగల్ దందాలపై కఠిన చర్యలు ఉంటాయని, తప్పుడు మార్గంలో నడవద్దని సూచించారు.. నాటు సారా, బెల్టు షాపుల నిర్వహణపై చర్యలు తప్పవని హెచ్చరించారు.. ఈ తనిఖీలో మర్రిగూడ పోలీస్ సిబ్బంది ఉన్నారు.


## రాజేంద్రనగర్ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ నాయకులు



గండిపేట్(క్రైం మిర్రర్): జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం నిర్ణయం హర్షనీయమని బీజేపీ నాయకులు స్వాగతించారు. రాజేంద్రనగర్ డివిజన్ ఓబీసీ మోర్చా అ్యధ్యక్షుడు మల్లేష్‌చారి ఆధ్వర్యంలో నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీధర్, మల్లేష్‌యాదవ్, సత్యనారాయణముదిరాజ్, హరికిషన్, జి.వాసు, డివిజన్ అధ్యక్షులు బాబురావు, విజయ్‌కుమార్, బండారి బాలకృష్ణ, సందీప్‌ముదిరాజ్, రాజుపైల్వాన్, సోల్కర్‌రెడ్డి, పి.సురేందర్‌యాదవ్, కోరని క్రాంతి, రాకేష్‌గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిరేవులలో పోస్ట్ ఆఫీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్(క్రైం మిర్రర్): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవులలో ఓల్డ్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నూతన పోస్ట్ ఆఫీస్‌ను గురువారం ప్రారంభించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హజరై ఆవిష్కరించారు. అనంతరం వృద్ధులకు, వితంతువులకు, సామాజిక ఫించన్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిరేవులలో పోస్ట్ ఆఫీస్ శాఖ ఏర్పాటు చేయడం హర్శించదగ్గ విషయమన్నారు. పోస్టు ఆఫీసర్ ద్వారా ప్రజలు ఎన్నో సేవలను పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్,మండల అధ్యక్షులు అశోక్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు కుమార్ గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## నార్సింగి మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల ర్యాలీ

గండిపేట్(క్రైం మిర్రర్): గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ మేడే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సీపీఐ కంట్రోల్ కమీషనర్ మెంబర్ పుస్తకాల నర్సింగ్‌రావు, తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్సన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు శంకరయ్య, సత్యం, మండల కార్యదర్శి స్వామి, కార్యదర్శి బాబురావు, మహాదేవ్, శ్రీను, మహ్మద్, గురునాథ్, నాయకులు పాల్గొన్నారు.

## బండ్లగూడలో ఘనంగా మేడే వేడుకలు





గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గండిపేట మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం వద్ద ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ హజరై మాట్లాడుతూ అమెరికా దేశం చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1న పని గంటల కోసం కార్మికులు చేపట్టన సమేమ సందర్భంగా ఆనాటి పాలకుల ఆదేశాలతో చికాగో నగరంలోని హే మార్కెట్‌లో కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించారని అనేక మంది కార్మికులు రక్తం చిందించారని ఫలితంగా మరణించిన కార్మికులను స్మరిస్తూ 1989లో రెండవ ఇంటర్నేషనల్ సమావేశంలో అంతర్జాతీయంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మెరుగైన పని పరిస్థితుల కోసం పోరాడే దినంగా మేడేను జరపాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ మే 20 దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు సుభాష్, సురేష్, నరేందర్, నవీన్, శ్రీధర్, వెంకటేష్, తోఫిక్, మల్లేష్, రామాంజనేయులు, కార్మికులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

గండిపేట్(క్రైం మిర్రర్): నార్సింగి ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి ట్రాఫిక్ పోలీస్‌స్టేసన్‌లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న షేక్ రహమతుల్లా(39) ఈ నెల 29వ తేదీన మధ్యాహ్నం బండ్లగూడ చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహిస్తున్నాడు. రిలయన్స్ స్మార్ట్ వద్ద కాలనీ రోడ్డు ప్రధాన రోడ్డుపైకి వస్తున్న ఏపి09సిఎల్9403 నెంబర్ గల అవెంజర్ వాహనం తీసుకువచ్చిన ఓ బైక్ రైడర్ భారీ వాహనాల రాకపోకల కారణంగా సైడ్ రూట్ తీసుకోవాలని సూచించాడు. బైక్ రైడర్ ద్వేషపూర్తింగా స్పందించి ఇష్టం వచ్చినట్లు నడుస్తా అంటూ అశ్లీల పదాలు ఉపయోగించాడు. అంతేకాకుండా సీవీ ఆనంద్ తనకు తెలుసు అని ఫోన్ చేసి నీపై కేసు నమోదు చేయిస్తానని బైక్ రైడర్ బెదించాడన్నారు. అనంతరం బైక్ రైడర్ కుమారుడు అక్కడకు చేరుకోని అసభ్య పదజాలంతో దూషణలకు పాల్పడ్డాడని విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిని అడ్డుకోవడం, దూషించడం వంటి చర్యలు వీరు చేశారని వాటిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు కోరాడన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## కారులో మంటలు



గండిపేట్(క్రైం మిర్రర్): కారులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైన సంఘటన పి.వి.నర్సింహ్మారావు ఎక్స్‌ప్రెస్‌వేపై చోటు చేసుకుంది. రాజేంద్రనగర్ సర్కిల్‌లోని ఆరాంఘర్ చౌరస్తా పి.వి.నర్సింహ్మారావు ఎక్స్‌ప్రెస్‌వే కింద పిల్లర్ నెంబర్ 312 వద్ద అర్ధరాత్రి ఓ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో కారులో ఉన్న నలుగురు బయటకి వచ్చి తమ ప్రాణాలను కాపాడుకున్నారు. స్థానికులు సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకోని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలకు కారు పూర్తిగా తగలబడిపోయింది.

## నేడు మాలల ఆత్మీయ సమ్మేళనం

**మాల మహానాడు డివిజన్ నాయకులు కట్ట శంకరయ్య**

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామ పరిధిలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం వద్ద మే 2న చౌటుప్పల్ డివిజన్ మాల ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు డివిజన్ నాయకులు కట్ట శంకరయ్య, ఈసం సోమేశ్వర్, పెరుమల్ల రవి, రాపోలు పవన్, దాసరి నరసింహ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ప్రముఖ అంబేద్కర్ వాది రేంజర్ల రాజేష్ హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. మాలల భవిష్యత్తు కార్యాచరణ పై సమావేశంలో చర్చించనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల డివిజన్ కమిటీల ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాల మహానాడు గ్రామ మండల ముఖ్య నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## పాతపద్ధతిలో విఐపి బ్రేక దర్శనాలు

తిరుమల,మే1(ఆర్ఎన్ఎ): తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాల కొత్త షెడ్యూల్ గురువారం నుంచి అమల్లోకి వచ్చింది. గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉదయం 5.30 గంటలకు మొదలై ఉదయం 11 గంటలకు ముగిసేవి. అయితే రాత్రి వేళల్లో కంపార్టుమెంట్లలో వేచి ఉండే భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించాలనే ఉద్దేశంతో గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను ఉదయం 10 గంటలకు మార్చారు. అయినప్పటికీ జనరల్ బ్రేక్ దర్శన భక్తులకు మాత్రం ఉదయం 8 గంటల నుంచి 10 గంటలోపు దర్శనం చేయిస్తున్నారు. ఇక, రెండవ నైవేద్యం గంట.. అంటే ఉదయం 10 గంటల తర్వాత ప్రొటోకాల్, రెఫరల్, శ్రీవాణి, ఉద్యోగులకు దర్శనం చేయిస్తున్నారు.



దాదాపు మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ బ్రేక్ దర్శనాలు నడుస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటైన ధర్మకర్తల మండలి తిరిగి బ్రేక్ దర్శనాల్లో పూర్వపు విధానాన్ని అమలుచేయాలని తీర్మానించింది. ఇందులో భాగంగా గురువారం నుంచి తిరిగి పాత పద్ధతిలో బ్రేక్ దర్శనాలను ప్రవేశపెట్టేందుకు టీటీడీ సిద్ధమైంది. ప్రొటోకాల్, రిఫరెల్, జనరల్ బ్రేక్ దర్శనాలను ఉదయం 7.30 గంటల లోపు పూర్తి చేసి తర్వాత వీలైనంత మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించి తిరిగి 10.15 గంటల నుంచి 11.30 గంటలలోపు శ్రీవాణి, టీటీడీ ప్రస్తుత, రి-టైర్డ్ ఉద్యోగులకు దర్శనం కల్పించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇక సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలనూ గురువారం నుంచి రద్దు చేసిన క్రమంలో ఉదయం గంట, మధ్యాహ్నం గంటన్నర అదనంగా సామాన్య భక్తులకు దర్శన సమయం లభించనుంది.

# కార్మికులను ఆదుకునే బాధ్యత మాదే

**ఇసుక కొరత లేకుండా చేశాం**


**శ్రీసిటీ, కర్నూలుతో ఆస్పత్రుల నిర్మాణం**

**నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు**

**నెల్లూరు,(క్రైమ్ మిర్రర్):** కార్మికులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కార్మికులకు వైద్య సేవల కోసం గుంటూరు, శ్రీ సిటీ, కర్నూలులలో ఆసుపత్రులను నిర్మిస్తున్నామన్నారు. గతంలో ఇసుక దొరకకపోవడంతో కార్మికుల చాలా ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పిస్తోందని సీఎం పేర్కొన్నారు. ఈరోజు నెల్లూరు జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదికపై మాట్లాడారు. ఈ రోజు మే డే. ఈరోజున



కార్మికులు, కష్టజీవులు గుర్తుకొస్తారు. కార్మికులను దోపిడీ చేనేకుండా అనునిత్యం వారి తరపున పోరాడి వారికి న్యాయం చేయడానికి పునరంకితమవుతాం. మన రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కార్మికులు ఎక్కువ ఉన్నారు. ఇందులో వ్యవసాయంపై ఆధారపడిన వారే అధికం. కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పిస్తోంది. భవన



నిర్మాణరంగంలో మహిళా కార్మికులే అధికంగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ జెండాలో కార్మికుల కోసం చక్రాన్ని పెట్టారు. దానిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళుతున్నాం. కేంద్ర రాష్ట్రాలలోని ఎన్డీఏ ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తున్నాయి. గతంలో ఇసుక దొరకకపోవడంతో కార్మికుల చాలా ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నాం. దీని వల్ల సులభంగా ఇసుక దొరుకుతోంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. నిర్మాణ రంగాన్ని అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నాం. నాలా చట్టాన్ని కూడా రద్దు చేశా. భవనాల నిర్మాణ అనుమతులలో ఎన్నో మార్పులు తీసుకువచ్చాం. కార్మికులకు వైద్య సేవల కోసం గుంటూరు, శ్రీ సిటీ-, కర్నూలులలో ఆసుపత్రులను నిర్మిస్తున్నాం. ఎంఎస్ఎంఈ పార్కులలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పరిశ్రమలకు అవసరమైన భూముల సమీకరణకు రైతులు సహకరిస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత తెలుగు జాతికి రాజధాని ఉండాలని అమరావతికి రూపకల్పన చేశాం. అమరావతిలో 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చారు. ప్రభుత్వ ఖర్చు లేకుండా రాజధానిని నిర్మిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## ఇరుదేశాలు యుద్ధానికి సిద్ధమవుతున్నాయి: ఫరూక్ అబ్దుల్లా


**పహల్గామ్ ఉగ్రదాడిపై నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా స్పందన**

**భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధం వచ్చే అవకాశం ఉందని హెచ్చరిక**

**పాకిస్థాన్ తీరును, ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించిన ఫరూక్**

**కశ్మీర్‌లో భద్రతా, నిఘా వైఫల్యాలను ఎత్తిచూపిన వైనం**

**యుద్ధం నివారించాలంటే దోషులను పట్టుకోవాలని సూచన**



జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటన దాయాది దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన వేళ, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) అధ్యక్షుడు, సీనియర్ నేత ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధం సంభవించే ప్రమాదం లేకపోలేదని ఆయన హెచ్చరించారు. ఉగ్రవాదుల దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు. మీడియాతో మాట్లాడిన ఫరూక్ అబ్దుల్లా, పహల్గామ్ దాడి అనంతరం నెలకొన్న పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. "రేపు ఏమి జరగబోతుందో ఎవరికీ తెలియదు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇరు దేశాలు యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది" అని అన్నారు. ఈ ప్రాంతంలో అస్థిరతను సృష్టించేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. అదే సమయంలో, కశ్మీర్‌లో భద్రతా లోపాలు ఉన్నాయనే విషయాన్ని కూడా ఫరూక్ అబ్దుల్లా ప్రస్తావించారు. "పహల్గామ్ దాడి జరగడానికి భద్రతా, నిఘా వైఫల్యాలు కూడా కారణమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు" అని వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని నివారించాలంటే, ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను, దాని వెనుక ఉన్న శక్తులను వీలైనంత త్వరగా గుర్తించి, పట్టుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. యుద్ధ నివారణకు ప్రయత్నాలు జరగాలని ఆకాంక్షించారు.

# కష్టపడితేనే పనివిలువ తెలుస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల కష్టాన్ని దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. మేడే సందర్భంగా గురువారం మంగళగిరిలో ఉపాధి శ్రామికులతో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుంచి ఉపాధి శ్రామికులు హాజరయ్యారు. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసిన వారిలో వివిధ జిల్లాల నుంచి పది మంది అధికారులను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కష్టపడడం నేర్చుకోవాలని, వ్యవసాయంలో యువత శిక్షణ పొందాలని అన్నారు. అలాగే ఉపాధిని వ్యవసాయానికి జోడించాల్సి ఉందన్నారు. ఉపాధి శ్రామికులు మాటలు వింటే ఆనందం కలిగించిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధి పనుల ద్వారా పేదలకు ఆసరా కలుగుతుందని చెప్పారు. మొగల్తూరులో తమకు ఉన్న రెండు ఎకరాల పొలం అమ్మేసుకున్నామని గుర్తుచేశారు. తర్వాత ఎనిమిది ఎకరాలుకొని .. తాను వ్యవసాయం చేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. శ్రమ , కష్టం విలువ తనకు తెలుసునని పవన్ కల్యాణ్ అన్నారు. ఉపాధి కూలీ పదం తొలగించి ఉపాధి శ్రామికులంగానే పిలుస్తామని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు, మీడియా కూడా ఈ శ్రామికులు పదం వాడాలని విజ్ఞప్తి చేశారు. ఇరవై ఏళ్ల వయసులో ఏం చేయాలో తనకు తెలిసేది కాదన్నారు. ఆ తర్వాత తనవంతుగా శ్రమ ఆయుధంగా ముందుకు సాగానని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని



తెలిపారు. శ్రామికులకు ఎంత మంచి చేయగలమో ఆలోచన చేస్తున్నామని అన్నారు. తమ మీద నమ్మకంతో ప్రజలు అధికారం అప్పగించారని తెలిపారు. మూగ జీవాల రోదన కూడా ఉండకూడదనేది తమ ఉద్దేశమని చెప్పారు. గజేంద్ర మోక్షం తరహాలో పంచాయతీ రాజ్ అధికారులు, సిబ్బంది మూగ జీవాల గొంతు తడుపుతున్నారని అన్నారు. తాము అదేశాలు ఇచ్చినా క్షేత్ర స్థాయిలో వారు పని చేస్తున్నందుకు అభినందిస్తున్నానని తెలిపారు. ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత జగన్ ప్రభుత్వానిదని ఆరోపించారు. మద్యం నిషేధిస్తామన్న వారు మద్యాన్ని ఏరులై పారించారని విమర్శించారు. పేదలు, శ్రామికులు కష్టాన్ని వైసీపీ ప్రభుత్వం దోచుకుని దాచుకుందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలను గాడిలో పెట్టి పాలన సాగిస్తున్నామని పవన్ కల్యాణ్ చెప్పారు. పల్లెల అభివృద్ధి దేశాభివృద్ధికి పట్టు-గొమ్మలని ఉద్ఘాటించారు. అందుకే పల్లె పండుగ పేరుతో రూ.377.37 కోట్లతో గోకులాలను పూర్తి చేశామని తెలిపారు. ప్రతి రైతుకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందన్నారు. 13,500 పశువుల తొట్టేల కోసం రూ. 60 కోట్లు- ఖర్చు పెట్టామంటే అది శ్రామికుల కష్టం వల్లేనని చెప్పారు. నాలుగు వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశామని అన్నారు. మరో నాలుగు వేల కిలోమీటర్ల రోడ్లకు శ్రీకారం చుట్టామని చెప్పారు. డోలీ వెళ్లే ప్రాంతాల్లో రోడ్లు వేసి అంబులెన్స్‌లు వెళ్లేలా చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు విజన్‌తో మోదీ సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు. మొగల్తూరులో ప్రధాని జీవన్ జ్యోతి గురించి తెలియదని పవన్ కల్యాణ్ అన్నారు. ఒక్కరోజే వారందరికీ వర్తించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎండ తీవ్రత వల్ల చాలా మంది ఇబ్బందులు పడతారని అన్నారు. కార్మికులకు 11 గంటల్లోపు పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. పనులు పెండింగ్‌లో ఉంటే సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి చోట నీడనిచ్చేలా చిన్న పాకలు ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ ఉన్న పరిస్థితులు బట్టి నీడ పట్టు-న ఉండేలా పని ప్రాంతాల్లో చూసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు కూడా అందుబాటు-లో ఉండేలా చూడాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం వేతనాలను సీఎం చంద్రబాబు పెంచారని గుర్తుచేశారు. శ్రామికులు ప్రమాద భీమా కోసం బ్యాంక్‌తో ఒప్పందం చేసుకున్నామని అన్నారు. ప్రధాని మోదీ నిర్దేశకత్వర,

# ఇదీ ఓ గెలుపేనా?

**చంద్రబాబుపై జగన్ ఫైర్**

**టీడీపీ ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో ధ్వజం**

**రాష్ట్రంలో 'రాక్షస పాలన' సాగుతోందని వ్యాఖ్య**

**స్థానిక ఎన్నికల్లో బెదిరింపులు, ప్రలోభాలకు పాల్పడ్డారని ఆరోపణ**

**కుప్పం, పిఠాపురం, మార్కాపురం, గాండ్లపెంట ఘటనల ప్రస్తావన**

**కార్యకర్తలకు 'జగన్ 2.0'లో పెద్దపీట వేస్తానని భరోసా**




రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్నది రాక్షస పాలన అని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పిఠాపురం, మార్కాపురం, కదిరి (గాండ్లపెంట), కుప్పం (రామకుప్పం) నియోజకవర్గాల నేతలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై ఆయన చర్చించారు.

**స్థానిక ఎన్నికల్లో అక్రమాలే తార్కాణం**

ఇటీవల జరిగిన కొన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ వ్యవహరించిన తీరు అప్రజాస్వామికంగా ఉందని జగన్ ఆరోపించారు. మెజారిటీ స్థానాలు వైఎస్సార్సీపీ గెలుచుకున్నా, అధికార దుర్వినియోగం, బెదిరింపులు, డబ్బు ప్రలోభాలతో టీడీపీ పదవులను కైవసం చేసుకుందని విమర్శించారు. "సత్యసాయి జిల్లా గాండ్లపెంటలో ఏడు ఎంపీటీసీలకు ఆరు వైసీపీ గెలిస్తే, బెదిరించి ఎంపీపీ పదవి లాక్కున్నారు. మార్కాపురంలో 15కు 15 మనమే గెలిచినా, సూట్‌కేసు రాజకీయాలతో ప్రలోభపెట్టారు. పిఠాపురం మున్సిపాలిటీలో 30 మందికి 26 మంది మన కౌన్సిలర్లే అయినా, వారిని భయభ్రాంతులకు గురిచేశారు" అని జగన్ ఉదహరించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కుప్పంలోనూ ఇదే దుస్థితి నెలకొందని ఆయన అన్నారు. "కుప్పం మున్సిపాలిటీలో 25 వార్డులకు 19 వైసీపీ గెలిస్తే, మా కౌన్సిలర్లను బెదిరించి, రూ. 50 లక్షలిచ్చి లాక్కుని ఛైర్మన్ పదవిని దక్కించుకున్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వారే ఇలా చేస్తే ఎలా? బెదిరింపులు, ప్రలోభాలతో గెలిచారు... ఇది గెలుపా?" అని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థను సైతం టీడీపీ తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని, ఇంతటి ప్రతికూలతలోనూ నిలిచిన కార్యకర్తల ధైర్యాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. గతంలో కొన్ని కారణాల వల్ల కార్యకర్తలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయామని అంగీకరించిన జగన్, రాబోయే 'జగన్ 2.0'లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఈ దుర్మార్గపు పాలనకు త్వరలోనే చరమగీతం పాడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఇది నరేంద్రమోదీ ప్రభుత్వం..

- **ఎవరినీ వదిలిపెట్టదు: అమిత్ షా హెచ్చరిక**
- **ఉగ్రవాదంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కఠిన హెచ్చరిక**
- **పిరికిపంద దాడులతో గెలిచామని భ్రమ పడవద్దని వ్యాఖ్య**
- **ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వమని, ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టీకరణ**
- **దేశం నుంచి ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని దృఢ సంకల్పం**
- **ఉగ్రవాదానికి పాల్పడిన వారికి తగిన శిక్ష తప్పదని పునరుద్ఘాటన**



"పిరికితనంతో చాటుగా వచ్చి దాడి చేసి ఇది తమ గొప్ప విజయమని ఎవరైనా భావిస్తే ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వం. ఎవరినీ విడిచిపెట్టదు" అని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరించారు. ఉగ్రవాదంపై పోరాటంలో కేవలం 140 కోట్ల మంది భారతీయులే కాకుండా యావత్ ప్రపంచం భారత్‌కు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. "ప్రపంచంలోని అన్ని దేశాలు సంఘటితంగా ఈ పోరాటంలో భారత ప్రజలతో నిలబడుతున్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు తమ పోరాటం ఆగదని అమిత్ షా పునరుద్ఘాటించారు. "ఈ దుశ్చర్యలకు పాల్పడిన వారికి కచ్చితంగా తగిన శిక్ష లభిస్తుంది" అని ఆయన హెచ్చరించారు.

# మాధవరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## నందమూరి యువసేన రాష్ట్ర నాయకులు, మాజీ వార్డు మెంబర్: దేప శ్యాంసుందర్ ముదిరాజ్

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: దివంగత మాజీ హోంశాఖ మంత్రి వర్యులు స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి సందర్భంగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన నందమూరి యువసేన రాష్ట్ర నాయకులు, మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్. అనంతరం శ్యాంసుందర్ మాట్లాడుతూ... ఎలిమినేటి మాధవ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్రవేశారని అన్నారు. అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి మాధవరెడ్డి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈరోజు దండు మల్కాపురం గ్రామం ఇంత అభివృద్ధి పథంలో ఉందంటే ఆనాడు మాధవరెడ్డి చేసిన పనులు, అయన ఆశయ సాధనకై దండు మల్కాపురం గ్రామానికి వారి సతీమణి ఉమా మాధవరెడ్డి





పంపిణీ చేసినటువంటి ఘాట్ కంచె భూముల పంపిణి గ్రామానికి బిక్ష అని ఇలాంటి మరెన్నో కార్యక్రమాలన్ని నిదర్శనమని అన్నారు. సాధారణ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర రాజకీయాల్లోకి ఎదిగిన మాధవరెడ్డి జీవితం నేటి తరం యువతకు ఆదర్శమని మాధవరెడ్డి ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేప నాగేష్, బుర్ర అయోధ్య, యండి షాదిక్, పబ్బు శ్రీనివాస్, సుంకరి సత్యనారాయణ, పటేల్ వెంకట్ రెడ్డి, గుర్రం అంజయ్య, ఎల్లంకి వెంకటయ్య, రాచర్ల భద్రయ్య, చింతకింది బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

### ఆసుపత్రి రిజిస్టర్లు పరిశీలించిన సబ్ కలెక్టర్

### బయోమెట్రిక్ హాజరు విధానం తప్పనిసరి చేయాలన్న సూచన

మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్: మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ గురువారం ఉదయం 11 గంటలకు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. సుమారు 30 నిమిషాల పాటు ఆయా వార్డులను పరిశీలించిన ఆయన, ఆసుపత్రిలో డాక్టర్లు,సిబ్బంది విధి నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.తనిఖీ సమయంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్ ఖాళీగా ఉండటంతో పాటు రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ గైర్హాజరుగా ఉండటం పట్ల సబ్ కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. డాక్టర్ల హాజరు రిజిస్టర్లు పరిశీలించిన ఆయన, ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ డాక్టర్లు, తనిఖీ విషయాన్ని తెలుసుకొని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి పరుగులు తీశారు. సమయపాలన పాటించకపోవడం, బయోమెట్రిక్ హాజరు విధానం లేని పరిస్థితిని కూడా సబ్ కలెక్టర్ సమీక్షించి, వీటి అమలుపై కలెక్టర్‌ను ఆదేశించారని తెలిపారు.పేషెంట్ వార్డులను సందర్శించిన ఆయన, రోగులతో మాట్లాడి ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాలు, వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. విధులకు గైర్హాజరైన 8 మంది సిబ్బంది వివరాలను కలెక్టర్‌కు నివేదిక రూపంలో అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీ సందర్భంగా సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ కూడా పాల్గొన్నారు.

# మిర్యాలగూడ తహసిల్దారుగా సంతోష్ కిరణ్ నియామకం

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్:** మిర్యాలగూడ తహసిల్దారుగా సంతోష్ కిరణ్ నియమితులయ్యారు. ఈ మేరకు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇంతకుముందు మిర్యాలగూడ తహసిల్దారుగా పనిచేసిన హరిబాబు ఇటీవల నల్గొండకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ప్రస్తుతం దేవరకొండలో తహసిల్దారుగా పనిచేస్తున్న సంతోష్ కిరణ్‌ను మిర్యాలగూడకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# మునుగోడులో కబ్జాకు గురైన భూములను వెంటనే గుర్తించాలి

### శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు స్థలంపై సమీక్ష

### ప్రభుత్వ భూములు సర్వే చేసి నివేదిక ఇవ్వాలి



నల్లగొండ క్రైమ్ మిర్రర్ : కబ్జాకు గురైన భూములను వెంటనే సర్వే చేయాలని శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు..మునుగోడు మండల కేంద్రములో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు అవసరమయ్యే స్థలానికి సంబంధించి గురువారం క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో శాసనసభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు..మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములు ఎన్ని కబ్జాకు గురయ్యావి,ఎంత మిగిలి ఉందని,వెంటనే సర్వే చేసి తేల్చాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు..ప్రభుత్వ భూమిని గుర్తించి దానిని ప్రజా అవసరాలకు ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు..మునుగోడులో ప్రభుత్వ భూమిని సర్వే చేసి నివేదిక పంపాలని శాసనసభ్యులు అధికారులకు ఆదేశించారు..ఆర్డీఓ శ్రీదేవి,తాసిల్దార్ నరేందర్,డిప్యూటీ తాసిల్దార్ నరేష్ ,సర్వేయర్ నాగేశ్వర్ రావు పాల్గొన్నారు..

# పెగడపల్లి లో 139వ మే డే ఉత్సవ ర్యాలీ ఏఐటిసి జెండా ఆవిష్కరణ

జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా పెగడపల్లి మండల కేంద్రంతో పాటు కీచులాటపల్లి ఎల్లాపూర్ రాజారాం పల్లి లో ఏ ఐ టి సి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగాయి మండల కేంద్రంలో ఏఐటిసి ఆధ్వర్యంలో 139వ మే డే ఉత్సవ ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ అనంతరం భూమేశ్వర్ ఏ ఐ టి యు సి జండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఈ కార్యక్రమానికముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ 1886 లో చికాగోలో హే మార్కెట్లో యాజమాన్యం కార్మికులకు మధ్యల పోరాటంలో కార్మికులు రక్తం చిందించారని అమరవీరుల స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు చికాగో అమరవీరుల స్ఫూర్తితో పని గంటలు తగ్గించాలని కార్మికులు సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధించుకున్న 8 గంటల రద్దు చేసే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తున్నాయని సమాన పనికి సమాన వేతనం చట్టం అమలు చేయాలని బోనస్ యాక్టర్లను తొలగించి ఉద్యోగ భద్రత దెబ్బతీసే విధంగా టైం బాండ్ ఎంప్లాయిమెంట్ విధానాన్ని అమలు చేయబోతుంది అని అన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చారు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చేశారని అన్నారు అసంఘటిత కార్మిక రంగంలోని కార్మికులు ఐక్యంగా ఉండి తమ ఆకులను సాధించుకోవాలని అన్నారు సమాన పనికి సమాన వేతనం 26,000 ఇవ్వాలని కార్మికులకు పని భద్రత




కల్పించాలని పిఎఫ్ ఈపీఎఫ్ గ్రాంట్ ఇవ్వాలని కార్మికుల హక్కులను పోరాడి సాధించుకోవాలని అన్నారు మధ్య భారత ంలో ఆదివాసి బిడ్డలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులతో ఒప్పందం చేసుకొని అడవి సంపదను దోచుపెట్టడానికే అడవి హక్కుల ఉల్లంఘన చేస్తూ గ్రామపంచాయతీలో తీర్మానాలు లేకుండా కేంద్ర ప్రభుత్వం 70 లక్షల కోట్ల టన్నుల సున్నపురాయి గ్రానైట్ బొగ్గు నిక్షేపాలు29 రకాల మైనింగ్ లను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి ఆదివాసి బిడ్డలను అకారణంగా మిలిటరీ సైన్యం చేత చంపిస్తున్నారని అన్నారు ఇప్పటికైనా అడవి సంపదను కాపాడాలని ఇలాగే ఒంటెద్దు పోకడతో కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రజల నుండి తిరుగుబాటు ఎదురవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లారపు నరసయ్య ఏఐటీయూసీ మండల కన్వీనర్ రాచర్ల సురేష్ బొమ్మెన శంకర్ బొమ్మన బాబు సిగిరి రాజ్ కుమార్ ఆత్మకూరి రాజేశం మేక చంద్రయ్య రౌట్ల స్వామి తోట గంగాధర్ పటేల్ లింగంపల్లి కొమురయ్య మచ్చ అంజయ్య ఇరుగురాల ప్రభాకర్ మల్లారపు శ్రీనివాస్ ఇరుగురాల కళ్యాణ్ సుంకె ప్రకాష్ సి పెల్లి రాజేశం శుద్ధపల్లి ఆంజనేయులు రౌట్ల లచ్చయ్య దీకొండ రాజయ్య బొమ్మన లక్ష్మణ్ భోగే భూమన్న గఫూర్ బోగా అంజన్న జుట్టు శేఖర్ సి పెల్లి లింగయ్య వడ్లూరి రాజయ్య కోలాపూర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో మూడున్నర కిలోల బంగారం పట్టివేత

హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్ పోర్టులో భారీగా బంగారం పట్టివేసారు. మస్కట్ నుంచి వచ్చిన విమాన సిబ్బంది వద్ద బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మస్కట్ నుంచి బంగారం తెచ్చి గ్రౌండ్ స్టాప్ కు ప్యాసింజర్లు అందించారు. ఎయిర్ పోర్ట్ నుంచి బంగారాన్ని బయటికి తీసుకొచ్చేందుకు గ్రౌండ్ స్టాప్ ప్రయత్నించగా.. 3.5 కిలోల బంగారాన్ని పట్టుకున్నారు. బంగారం స్మగ్లర్ కి సహకరించిన గ్రౌండ్ స్టాప్ ని డీఆర్ఐ అధికారులు పట్టు-కున్నారు. ఎయిర్ పోర్ట్ నుంచి పార్కింగ్ వరకు బంగారం తీసుకొచ్చి అప్పగిస్తుండగా పట్టు-కుని.. 3.5 కిలోల బంగారాన్ని సీజ్ చేశారు. పట్టుబడ్డ బంగారం విలువ దాదాపు 3 కోట్ల 45 లక్షల రూపాయలు ఉంటుందని అంచానా వేశారు.

# దూకుడు పెంచిన ఎసిబి

### ఏప్రిల్‌లో రికార్డుస్థాయిలో 21 కేసులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది. అవినీతి, అక్రమాస్తుల విషయాల్లో కేసుల నమోదుతో దూసుకెళుంది. కేవలం ఒక్క ఏప్రిల్ నెలలో మొత్తం 21 కేసుల నమోదు అయ్యాయి. 13 ఏసీబీ ట్రాప్ కేసులు, 2 అక్రమాస్తుల కేసులు, 2 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 2 ఆశ్చర్యపరిచే తనిఖీ కేసులు, 2 సాధారణ కేసులు చేసినట్లు-ప్రకటించింది. 20 మంది ప్రభుత్వ ఉద్యోగులు అరెస్ట్, రిమాండ్ చేయబడ్డారు. కాగా, 5. 02 లక్షల సొమ్మును ఏసీబీ సీజ్ చేసింది. ఒక అధికారి ఇంట్లో సోదాలు చేసి 3.51 కోట్ల రూపాయల అక్రమాస్తులను గుర్తించింది. మాజీ ఊకఈ హరిరామ్ అక్రమాస్తులు మార్కెట్ వాల్యూ ప్రకారమ్ 13.50 లక్షల ఆస్తులుగా గుర్తించారు. లంచం డిమాండ్ చేస్తే 1064 కాల్ చేయాలని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు పేర్కొన్నారు.

# లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులు

### తమిళనాట రైతు బలవన్మరణం

చెన్నై,మే: లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులకు ఒక రైతు బలయ్యాడు. వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన తమిళనాడులోని సేలం జిల్లాలో జరిగింది. తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీలో బలవంతపు రికవరీ పద్ధతులను అరికట్టడానికి బిల్లును ఆమోదించిన రెండు రోజులకే ఈ మరణం సంభవించింది. జిల్లాలోని వళపడికి చెందిన తుక్కియంపాలయం నివాసి అయిన 55 ఏళ్ల వడివేలు, తన భూమిని తాకట్టుపెట్టి ఓ ప్రైవేట్ బ్యాంక్ నుంచి రూ. 4.80 లక్షల అప్పు తీసుకున్నాడు. ఏప్రిల్ 10న వాయిదా చెల్లించకపోవడంతో, మంగళవారం బ్యాంక్ లోన్ రికవరీ ఏజెంట్లు- వడివేలుని వేధించడం ప్రారంభించారు.

# సిపిఐ , ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

### సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి




చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ సిపిఐ పార్టీ కార్యాలయం ముందు జెండాను సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమెరికా దేశంలోని చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1వ తేదీన రోజుకు 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు లక్షలాదిమంది నిరసన ప్రదర్శన నిర్వహించగా పోలీసులు జరిపిన కాల్పుల్లో కొంతమంది చనిపోగా వారి రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండాగా ఎగురవేయడం జరిగిందన్నారు. ఆ మేడే స్ఫూర్తితో కార్మికుల పోరాటం మరింత పదునెక్కించి ఎనిమిది గంటల పని దినాలను సాధించుకుందన్నారు. ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో వలిగొండ రోడ్డులో ఏర్పాటుచేసిన ఏఐటియుసి జెండాను ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ ఎగురవేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జెండాను పాపగళ్ళ శంకరయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ మాట్లాడుతూ... హమాలి, ఆటో, ట్రాన్స్పోర్ట్, కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని, లేబర్ కోడ్లను, రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, ఆటో డ్రైవర్లకు 60 సంవత్సరాలు దాటిన వారికి 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూట్లీ ,బోనస్, పెన్షన్, చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, ఏఐటియుసి మండల అధ్యక్షుడు టంగుటూరి రాములు, ఎస్ ఏ రెహమాన్, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, నీళ్ల బిక్షపతి, రొండి నరసింహ, కొండూరు వెంకటేష్, బోయ మంకులు, ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు, ముప్పిడి నరసింహ, బెడద రమేష్ ,పాప గళ్ళ మల్లేష్ ,గంగాదేవి రమేష్, బందెల స్వామి, పబ్బురాజు, శ్యామల రవి కుమార్, నల్ల పరమేష్, గుండెబోయిన భాస్కర్ బండి రమేష్, ఎస్ కే సలీం, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.